# సినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 8 మే 2025 సంపుటి : 23 సంచిక : 341 పేజీలు : 12 వెల : రూ.4.00

TELANGANA & ANDHRA PRADESH







2

## భారత్ మాతాకీ జై.. మేమంతా మీ వెంటే

-సైన్యానికి బాసటగా నిలిచిన చిత్రరంగం

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఈ దాడు లు చేసినట్లు- కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్





2

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

-తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ

న్యూఢిల్లీ : పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరే షన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగు తోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండి యన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు



2

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం

**ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్**

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్ లోని మొత్తం 9 ఉగ్రస్థావ రాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవా దులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీ య భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపం చదేశాలకు వివరించారు. భారతదే శానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర

# ఏడాదిలో 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం



- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను



ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై

-మిగతా 2లో

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో

# మోడీ భేటీ

- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటు-ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ-లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు,



డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ-కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు- వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది.

### సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా

# నేడు ర్యాలీ

- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్:** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్


-మిగతా 2లో





# తహసీల్దార్ కన్వర్షన్ లీలలకు సాక్ష్యాలు ఇవిగో


- రియాజుద్దీన్ రాకముందు రియాజుద్దీన్ వచ్చిన తర్వాత అన్నట్లు రికార్డు క్రియేట్ చేసిన ఘనుడు
- గతంలో విధులు నిర్వహించిన మండలంలో కోర్టు కేసులో ఉన్న భూమిని సైతం నాలా కన్వర్షన్ చేసినట్లు ఆరోపణలు
- రియాజుద్దీన్ రాకముందు అనుమతి లేని వెంచర్ లు చేసే రియల్టర్‌లకు చుక్కలు చూపించిన రియల్టర్ లు
- రెవెన్యూ శాఖలో దుమారం రేపుతున్న జననిర్ణయం కథనాలు


**వరంగల్ :** క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం... మనకు నిత్యం వినపడే మాటలు అచ్చం అలాగే రియాజుద్దీన్ రాక ముందు..?రియాజుద్దీన్ వచ్చిన తర్వాత అనే స్థాయిని ఆ తహశీల్దార్ క్రియేట్ చేసినట్లు ఆ మండలంలో జరిగిన నాలా కన్వర్షన్ లను చూస్తే స్పష్టంగా కనిపిస్తోంది. వివరాల్లోకెళితే వరంగల్ జిల్లా గీసుగొండ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రియాజుద్దీన్ ఆ మండలంలో అనుమతి లేని వెంచర్ లను ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు తహశీల్దార్ కంటే ముందు ఆ మండలంలో విధులు నిర్వహించిన తహశీల్దార్ లు -మిగతా 2లో











### అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

# అసలు సినిమా ముందుంది

**-ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ :** అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు. .ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకా రంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.

# మొదటి పేజీ తరువాయి...

## భారత్ మాతాకీ జై.. మేమంతా మీ వెంటే

వ్యోమికా సింగ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతా భారత సైన్యానికి జేజేలు పలుకుతోంది. 'భారత్ మాతా కీ జై', 'మేమంతా మీ వెంటే' అంటూ నెటిజన్‌లు, ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మేం సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా అచంచలమైన సంకల్పానికి చిహ్నంగా కూడా ఉపయోగిస్తాం. మాకు ఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా, గతం కంటే బలంగా వస్తాం. భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, బీఎస్ఎఫ్‌లోని ప్రతీ ధైర్యవంతుడికి వందనాలు. మీ అందరి ధైర్యం మా గర్వాన్ని మరింత పెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోంది. జైహింద్ అని మోహన్‌లాల్ పోస్ట్ పెట్టారు. 'ఆపరేషన్ సిందూర్'పై సినీ ప్రముఖులు కూడా స్పందించారు. ఉగ్రదాకి తగిన న్యాయం జరిగింది. మేరా భారత్ మహాన్. సైనికులకు సెల్యూట్ అని మహేశ్‌బాబు పేర్కొన్నారు. మన ఆర్మీ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. జైహింద్ అంటూ ఎన్టీఆర్ పోస్ట్ చేశారు. రియల్ హీరోలకు సెల్యూట్. దేశం కోసం ఇండియన్ ఆర్మీ ఏం చేయగలదో 'ఆపరేషన్ సిందూర్'తో మరోసారి రుజువైంది. దేశం గర్వపడేలా చేశారు. జైహింద్ అని నటుడు మమ్ముట్టి తెలిపారు. సాయుధ దళాలు ఒక్క-టైన వేళ.. గర్వంగా ఉంది. భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక సైనిక చర్యను అభినందిస్తున్నానని కమల్ హాసన్ అన్నారు. జైహింద్.. ఆపరేషన్ సిందూర్ అంటూ నాని పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి సమాధానం 'ఆపరేషన్ సిందూర్'. జైహింద్ అని కల్యాణ్‌రామ్ లన్నారు. ఇదీ భారతసైన్యం.. జైహింద్ అని శివ కార్తికేయన్ ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' కలిసి నిలబడదామంటూ ప్రముఖుల పోస్ట్‌లు.. పెట్టారు.

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహావల్‌పూర్‌లోని జైష్-ఎ- మొహమ్మద్ బలమైన స్థావరం, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్ఓ గుర్తించింది. వారి స్థానాల గురించి నిఘా సమాచారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉండవచ్చని భారత సైన్యం అంచనా వేస్తోంది.ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పనిచేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరింపులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కిక్ష అత్యాధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించడం వలన ఉగ్రవాదులను ట్రాక్ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం

పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు- మిత్ర దేశాలకు వెల్లడించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపార్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు. భారత్‌కు ఘర్షణను పెంచే ఉద్దేశ్యం లేదని, కానీ పాకిస్తాన్ తీవ్ర తరం చేయాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దోవల్ అమెరికా ఎన్ఎస్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియా ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ అధికారి షేక్ తహ్నూన్, జపాన్ అధికారి మసటాకా ఒకానోలతో మాట్లాడారు. చైనా సీపీసీ సెంట్రల్ కమిటీ- పోలిట్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడి దౌత్య సలహాదారు ఇమ్మాన్యుయేల్ బోనేతో మాట్లాడారు.

## సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా

రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తహసీల్దార్ కన్వర్షన్ లీలలకు సాక్ష్యాలు ఇవిగో...

అనుమతి లేని వెంచర్ లలో ఒక్క ప్లాటును కూడా నాలా కన్వర్షన్ చేయకపోవడం గమనార్హం. 2023 శాసనసభ ఎన్నికల ముందు సదరు తహశీల్దార్ బదిలీ పై రావడంతో నాన్ లేఅవుట్ వెంచర్ లు చేసే రియల్టర్ లకు సదరు తహశీల్దార్ ఓ ఆయుధంగా మారినట్లు చెప్పవచ్చు.

**రియాజుద్దీన్ రాకముందు...?వచ్చిన తర్వాత.....**

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో అనుమతి లేని వెంచర్ లు కుప్పలు కుప్పలుగా అవతరించడంలో పరోక్షంగా ప్రస్తుత తహశీల్దారే కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రియాజుద్దీన్ సదరు మండలానికి రాకముందు నాన్ లేఅవుట్ వెంచర్ లు చేసే రియల్టర్ లు గత తహశీల్దార్ ల సహకారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. కానీ ప్రస్తుత తహశీల్దార్ ఎప్పుడైతే బాధ్యతలు స్వీకరించారో అప్పటి నుండి నాన్ లేఅవుట్ వెంచర్ లు చేసే రియల్టర్ జెట్ స్పీడ్ లో అక్రమంగా వెంచర్ లు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. శాసన సభ ఎన్నికల ముందు గీసుగొండ మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఈ అధికారి రియల్టర్ లకు అనుకూలంగా వందలాది ప్లాట్లను గజాల వారిగా నాలా కన్వర్షన్ చేసినట్లు తెలుస్తోంది. సదరు తహశీల్దార్ గీసుగొండ మండలానికి రాకముందు పదుల సంఖ్యలో నాలా కన్వర్షన్ లు జరిగితే, ప్రస్తుత తహశీల్దార్ బాధ్యతలున స్వీకరించిన తర్వాత వందలాది నాలా కన్వర్షన్ లు జరగడం గమనార్హం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే తహశీల్దార్ రియాజుద్దీన్ చేసిన ప్రతీ నాలా కన్వర్షన్ అనుమతి లేని వెంచర్ లలోని ప్లాట్లే అని ఆయనకు తెలిసి మరీ కన్వర్షన్ చేయడం కొసమెరుపు. జననిర్ణయం కథనాలలు రెవెన్యూశాఖ తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర దుమారం రేపుతుండగా కథనాలను ఎలా అడ్డుకోవాలని సదరు తహశీల్దార్ శతవిధాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

**కలెక్టర్ మేడం కాస్త దృష్టి సారించండి**

గీసుగొండ తహశీల్దార్ గా రియాజుద్దీన్ రాక ముందు... ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన నాలా కన్వర్షన్ లను కలెక్టర్ పరిశీలిస్తారా?

కన్వర్షన్ ల వెనుక మతలబేంటో కలెక్టర్ మేడం గమనిస్తారా..?

కలెక్టర్ మేడం విచారణ చేస్తే తహశీల్దార్ బండారం బయటపడేనా...?

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ పాల్గొన్నారు.

### శ్రమ శక్తి అవార్డు గ్రహీత

# బిల్లా శ్రీకాంత్‌కి ఘన సన్మానం

**కాశీబుగ్గ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాశీబుగ్గ 20వ డివిజన్ లో ఇటీవల బిల్లా శ్రీకాంత్ శ్రమ శక్తి అవార్డు గ్రహీత పొందారు,బుధవారం వారికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ను పూలబొకె అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ వారి సేవలను గుర్తించడం, ప్రోత్సహించడం. బలోపేతానికి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. ఆయన కృషికి నిదర్శనమే ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మే డే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన వేడుకలో శ్రమశక్తి అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు.అవార్డు గ్రహీతలను సన్మానించడం ద్వారా వారికి మరింత పని చేయాలని,వారి సేవలను కొనసాగించాలని ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేశ్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు జన్ను రవి పెండ్యాల కొమురయ్య పెండ్యాల స్వరాజ్ ఏకాంబరం గొర్రె ప్రశాంత్ తోట బాలరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### కాచిగూడ రైల్వే స్టేషన్‌లో

# ఘనంగా జరిగిన మాక్ డ్రిల్

**హనుమకొండ:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రయాణికుల భద్రత పై తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను రైల్వే సివిల్ డిఫెన్స్ అధికారుల ఆధ్వర్యం లో బుధవారం కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఘనంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ డైరెక్టర్ కే బాలాజీ.ఉదయ్నాథ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్.రాజదూర్. ఎమర్జెన్సీ అధికారి. టి. సుధీర్ బాబు సివిల్ డిఫెన్స్ ఇన్స్పెక్టర్ అనంతరం వారు మాట్లాడుతూ పహల్గోన్ లో జరిగిన ఉగ్ర దాడిలో అమాయకులు ఏ విధంగా తప్పించు కోవాలో తెలియక ప్రాణాలు వదిలిన క్రమం లో ఏ విధంగా మనం మన ప్రాణాలను కాపాడు కోవాలో అని అంశానికి సంబంధించిన ప్రత్యేక చర్యలను రైల్వే సివిల్ డిఫెన్స్ అధికారులు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సివిల్ డిఫెన్స్ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు



# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్

**హైదరాబాద్ :** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం



యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయ స్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

**-ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం**

**-ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ**

**-లక్ష్యిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**

**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మటు బెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్దీ, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు- ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు- బోర్డర్ యాక్షన్ టీ-మ్, స్నైపింగ్ -టె-క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు- సమాచారం. వీటితోపాటు- ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

**న్యూఢిల్లీ :** కృష్ణా నది నుంచి ఏపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.


ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## భారత్ గర్జన...
# సింధూరం మెరిసింది

సంపాదకీయం

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకార్జ్వాలతో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో బిర్రబిస్సులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న బిర్రబిస్సులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాలైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగి పోతారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్ కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగా శత్రువు పన్నిన ఉచ్చులో ఇరుక్కోకుండా అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనీయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరుణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని ఆపరేషన్ పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా ఊహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సైన్యం సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాకికు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ పాక్పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్షిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని సంగానే కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుతోనే మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మంది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశారు. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్లో అమాయకులైన హిందువులను 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తెల్సుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారతీను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, ఉగ్రమూకల తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ది చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్తోతో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరా పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండానే భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహించలేని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనుకొనే లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావరణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులను పాలపోషించడం లేదు. కాశ్మీర్ లో ఉగ్రవాద ఏరివేతతో పాటు దేశానికి రావణకష్టంలా రగులుతున్న కాశ్మీర్కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా మారింది. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారతదేశం హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్ళు కూడా ఉండవని గుర్తించాలి.

# ఖమ్మం జిల్లా బెబ్బులి : సర్దార్ జమలాపురం కేశవరావు



సర్దార్ జమలాపురం కేశవరావు, తెలంగాణ స్వాతంత్ర్య సమరంలో ఓ ధీర వీరుడిగా కీర్తి గడించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడిగా చరిత్రలో నిలిచిన మహనీయుడు. ఆయన జీవితం, త్యాగం, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఈ రోజుకీ ఖమ్మం జిల్లా ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచి ఉన్నాయి. 1908 సెప్టెంబరు 3న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో జమలాపురం వెంకటరామారావు, వెంకటనరసమ్మ దంపతులకు జన్మించిన కేశవరావు, సంపన్న జమీందారీ కుటుంబంలో పుట్టినప్పటికీ, సామాజిక అన్యాయాలపట్ల సునిశితమైన దృష్టిని, ప్రజల కష్టాలపట్ల సానుభూతిని పెంచుకున్నారు. ఆయన జీవితం ఒక సామాన్య మానవుడు అసాధారణ సంకల్పంతో ఎలా చరిత్రను రూపొందిస్తాడో చాటే గాథ. కేశవరావు బాల్యం నాటి దేశ రాజకీయ పరిస్థితులు ఆయన మనసును కలచివేశాయి. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య పూర్తిచేసిన ఆయన, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. ఈ కాలంలోనే నిజాం పాలనలో ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న వెట్టిచాకిరీ, అణచివేతలను దగ్గరగా చూశారు. ఈ అనుభవాలు ఆయనలో స్వాతంత్ర్య ఆకాంక్షను రగిల్చాయి. గాంధీజీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైన కేశవరావు, భారత స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన, తెలంగాణలో కాంగ్రెస్ ఉద్యమాన్ని బలోపేతం చేశారు.నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు అనుభవించిన కష్టనష్టాలు కేశవరావును తీవ్రంగా కలిచాయి. వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులు, భూస్వామ్య విధానాలు ప్రజలను దుర్భర జీవితంలోకి నెట్టివేశాయి. ఈ పరిస్థితులను మార్చడానికి ఆయన వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో కాలినడకన పర్యటించి, ప్రజల్లో చైతన్యం నింపారు. ఆయన ప్రసంగాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలు ప్రజలను ఉత్తేజపరిచాయి. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసి, ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేశారు. 1946లో మెదక్ జిల్లా కందిలో ఆయన అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ, బ్రహ్మాండమైన ఊరేగింపుతో అందరి దృష్టిని ఆకర్షించింది. 1947లో మధిరలో స్టేట్ కాంగ్రెస్ నిర్వహించిన సత్యాగ్రహంలో కీలక పాత్ర పోషించిన కేశవరావు, దీని ఫలితంగా రెండేళ్ల కారాగార శిక్షను ఎదుర్కొన్నారు. ఈ శిక్ష కేశవరావు సంకల్పాన్ని దెబ్బతీయలేదు బదులు, ఆయన పోరాట స్ఫూర్తిని మరింత పెంచింది.కేశవరావు జీవితంలో ఆసక్తికరమైన అంశం ఆయన సెలవులపట్ల చూపిన విశిష్టమైన వైఖరి. ఆయన జీవితంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని చెప్పబడుతుంది. ఆయనకు సెలవు అంటే ప్రజాసేవ నుండి విరామం కాదు బదులు, ఆ సమయాన్ని కూడా గ్రామాల్లో పర్యటించడానికి, ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వాటిని పరిష్కరించేందుకు ఉపయోగించారు. ఈ నిస్వార్థ సేవాభావం ఆయనను 'దక్కన్ సర్దార్'గా, 'ఉక్కు మనిషి'గా ప్రజల హృదయాల్లో నిలిపింది. ఆయన సమయాన్ని, శక్తిని పూర్తిగా ప్రజల కోసం అర్పించారు, ఇది ఆయన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం.స్వాతంత్ర్యోద్యమంలో కేశవరావు పాత్రను గుర్తించినప్పుడు, ఆయన సమకాలీన నాయకులతో సంబంధాలు, వారితో సమానమైన త్యాగధనుడిగా కూడా పేరు పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారితో ఆయనకు ఉన్న సామ్యం గురించి చరిత్రకారులు ప్రస్తావించారు. ధైర్యంలో, త్యాగంలో, దేశసేవలో ఇద్దరూ సమానులే. అయితే, కేశవరావు జీవితంలో ఎదురైన సవాళ్లు కూడా తక్కువ కాదు. జైలు జీవితం, ఆర్థిక కష్టాలు, పార్టీలోని కొందరు నాయకుల నుండి వచ్చిన ఒత్తిళ్లు ఆయనను మానసికంగా, శారీరకంగా పరీక్షించాయి. అయినప్పటికీ, ఆయన తన లక్ష్యం నుండి వెనక్కి తగ్గలేదు.1953 మార్చి 29న, కేవలం 45 ఏళ్ల వయసులో కేశవరావు ఈ లోకాన్ని వీడారు. ఆయన అకాల మరణం తెలంగాణ స్వాతంత్ర్యోద్యమానికి తీరని లోటు. అయినా, ఆయన విత్తిన చైతన్య బీజాలు, ప్రజల్లో నింపిన స్వాతంత్ర్య ఆకాంక్షలు నీరాజనాలై ఈ రోజుకీ సజీవంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఆయన స్మారకాలు, ఆయన పేరిట నిర్మించిన సంస్థలు ఆయన ఔన్నత్యానికి అద్దం పడతాయి. కేశవరావు జీవితం ఒక నాయకుడు తన జీవితాన్ని సమాజ సేవకు ఎలా అంకితం చేయాలో చూపే దీపస్తంభం.సర్దార్ జమలాపురం కేశవరావు జీవితం ఒక స్ఫూర్తి గాథ. ఆయన ధైర్యం, త్యాగం, నిస్వార్థ సేవ ఈ రోజు కూడా యువతకు ఆదర్శం. ఆయన లాంటి నాయకులు లేనట్లయితే, తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం ఇంతటి ఉత్తేజాన్ని, విజయాన్ని సాధించేది కాదు. ఆయన స్మృతిని సజీవంగా ఉంచడం, ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత. కేశవరావు జీవితం మనకు ఒక సందేశాన్ని ఇస్తుంది. సమాజంలో మార్పు తీసుకురావాలంటే, నిజాయతీ, సంకల్పం, ప్రజల పట్ల అంకితభావం ఉండాలి.



-డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

**మే 8... దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వర్ధంతి**

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు,




కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్గా పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు. 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాధ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షరతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 - నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు.అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల 9440595494

# దేశ వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవం

**- జన్యు సవరణాధారిత వరి వంగడాల అభివృద్ధి**




ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఒక చారిత్రాత్మక ప్రకటన చేస్తూ మొట్టమొదటిసారిగా జన్యు సవరణ ద్వారా అభివృద్ధి చేయబడి విడుదల చేయబడిన వరి వంగడాలైన 'కమల' (డిఆర్ఆర్ ధాన్ 100), 'పూసా డీఎస్టీ రైస్ 1' లను మనదేశం విజయవంతంగా అభివృద్ధి చేసిందని ప్రకటించారు. జన్యు సవరణ మొక్క సొంత జన్యువులను 'ఎడిట్' చేసే పద్ధతిగా భవిష్యత్ వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడంలో ఒక కొత్త ఆశ ఇచ్చే మార్గంగా కనిపిస్తోంది. ఈ సాంకేతికత సరైన నియంత్రణలు, పారదర్శకతతో ఉపయోగించడం ద్వారా భారతీయ వరి సాగులో గణనీయ పురోగతి సాధ్యమవుతుంది. ఈ వంగడాలను మే 2025లో అధికారికంగా విడుదల చేశారు. ఇవి పరిశోధనా దశ నుండి క్షేత్రస్థాయి సాగుకు రావడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. రైతుల కోసం నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, విస్తృత పంపిణీ ప్రక్రియలు పూర్తి కావాల్సి ఉంది. దీనికి సుమారు రెండు నుండి నాలుగు సంవత్సరాలు పట్టవచ్చని అంచనా.

**నూతన వంగడాల ఆవిష్కరణ - ఒక మైలురాయి:**

ఈ నూతన వంగడాల అభివృద్ధిలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్ ) ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్, హైదరాబాద్‌బీ ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, న్యూఢిల్లీ శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించారు. ఆధునిక జన్యు సవరణ పద్ధతులైన క్రిస్పర్-కాస్ ఆధారిత టెక్నాలజీని ఉపయోగించి వీటిని రూపొందించారు. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే ఇవి గతంలో చర్చకు వచ్చిన జన్యుమార్పిడి (జియం) పంటల కోవలోకి రావు. జన్యుమార్పిడిలో బయటి జీవుల నుండి జన్యువులను చేర్చడం జరుగుతుంది. కానీ జన్యు సవరణలో వరి మొక్క సొంత జన్యువులలోనే నిర్దిష్ట, ఖచ్చితమైన మార్పులు చేస్తారు. బయటి నుండి అదనపు డీఎన్ఏను చేర్చరు. ఈ తేడా సాంకేతికంగానే కాకుండా, నియంత్రణపరంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సాంకేతికతలో రెండు ముఖ్య పద్ధతు లున్నాయి. అవి "జన్యుమార్పిడి (జన్యుపరంగా మార్పు చెందినది)", "జన్యు సవరణ ". ఈ రెండు పద్ధతుల మధ్య ప్రాథమిక తేడాలను చూద్దాం.

**జన్యుమార్పిడి వరి:**

జన్యుమార్పిడి ప్రక్రియలో ఒక జీవి (వరి మొక్క అనుకుందాం) లోపలి జన్యువులలోకి మరొక పూర్తిగా భిన్న జీవి నుండి తీసుకున్న జన్యువులను ప్రవేశపెడతారు. బ్యాక్టీరియా, వైరస్ లేదా వేరే మొక్కల నుండి వేరు చేసిన జన్యువులను వరి మొక్క లోపలి జన్యు పదార్థం లోపలికి శాశ్వతంగా కలిసిపోయేలా చేస్తారు. ఈ బయటి నుండి చేర్చబడిన జన్యువుల ద్వారా వరి లోపలి కొత్త లక్షణాలు పుడతాయి. లేదా ఉన్న లక్షణాలు బాగా మారతాయి. ఉదాహరణకు, పురుగులకు నిరోధకత కలిగించడానికి, లేదా పోషక విలువలు పెంచడానికి బయటి జన్యువులను చేర్చవచ్చు. ఈ ప్రక్రియలో వరి మొక్క లోపలి జన్యు పదార్థంలోకి 'విదేశీ జన్యు పదార్థం' చేరుతుంది.

**జన్యు సవరణ వరి:**

జన్యు సవరణ అనేది జన్యు సాంకేతికత లోపలి ఒక కొత్త విధానం. ఇది ఒక మొక్క సొంత జన్యువులలోనే అత్యంత ఖచ్చితమైన, నిర్దిష్టమైన మార్పులు చేసే పద్ధతి. క్రిస్పర్-కాస్9 వంటి అధునాతన జన్యు సవరణ సాధనాలను ఉపయోగించి డీఎన్ఏ లోని కావలసిన నిర్దిష్ట భాగాలను కత్తిరించడం, తొలగించడం లేదా స్వల్ప మార్పులు చేయడం జరుగుతుంది. ఇది ప్రకృతిలో సహజంగా జరిగే ఉత్పరివర్తనాల మాదిరిగానే ఉంటుంది. కానీ ప్రయోగశా లలో అత్యంత నియంత్రిత, ఖచ్చితమైన పద్ధతిలో జరుగు తుంది. ఈ పద్ధతిలో బయటి నుండి ఎలాంటి అదనపు జన్యువులను వరి మొక్క లోపలికి పంపరు. బదులుగా, ఆధునిక జన్యు సవరణ సాధనాలను ఉపయోగించి వరి మొక్క సొంత జన్యు పదార్థం లోపలి నిర్దిష్ట, ఖచ్చిత భాగాలను కత్తిరించడం, తీసివేయడం, లేదా స్వల్ప మార్పులు చేయడం చేస్తారు. ఈ మార్పులు ప్రకృతిలో సహజంగా జరిగే ఉత్పరివర్తనాల మాదిరిగానే ఉంటాయి. కానీ అవి చాలా నిర్దిష్టంగా, నియంత్రిత పద్ధతిలో జరుగుతాయి. లక్ష్యం ఏటంటే, బయటి జన్యువులను చేర్చకుండానే వరి లోపలి కావలసిన లక్షణాలు (ఉదాహరణకు, ఎక్కువ దిగుబడి, కరువును తట్టుకునే శక్తి, తెగుళ్ళ నిరోధకత) తీసుకురావడం.

**వీటిని అభివృద్ధి చేసింది వీరే !**

" కమల (డీఆర్ఆర్ ధాన్ 100)" వంగడాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) ఆధ్వర్యంలోని భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ ఆర్), హైదరాబాద్ లోని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో రైతులు, వినియోగదారులు బాగా ఇష్టపడే సాంబ మసూరి (బీపీటీ 5204) వరి రకం నుండి జన్యు సవరణ ద్వారా మెరుగుపరచబడింది. ఇక " పూసా డీఎస్టీ రైస్ 1 వంగడాన్ని " ఐకార్ ఆధ్వర్యంలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ), న్యూఢిల్లీ లోని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనికి మూలం ఎంటీయు 1010 (కాటన్ డోరా సన్నాలు) అనే మరో ప్రసిద్ధ సన్న గింజల వరి రకం. ఈ రెండు వంగడాలను క్రిస్పర్-కాస్ ఆధారిత ఎస్డీఎన్1 అనే నిర్దిష్ట జన్యు సవరణ పద్ధతిని ఉపయోగించి అభివృద్ధి చేశారు.

**కమల, పూసా డీఎస్టీ రైస్ 1 ప్రత్యేకతలు:**

విడుదలైన రెండు వంగడాల్లో 'కమల' వంగడాన్ని రైతులు బాగా ఇష్టపడే సాంబ మసూరి రకం నుండి అభివృద్ధి చేశారు. కమల వంగడం దాని మూల రకం సాంబ మసూరి కంటే దాదాపు 19% అధిక దిగుబడినిచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. దీని ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, సాధారణంగా 145-150 రోజులు పట్టే సాంబ మసూరితో పోలిస్తే, కమల కేవలం సుమారు 130 రోజుల్లోనే అంటే 15-20 రోజులు ముందుగానే కోతకు వస్తుంది (పక్వానికి రావడం). ఈ తక్కువ కాల వ్యవధి వల్ల సాగునీటి వినియోగం గణనీయంగా తగ్గి నీటిని ఆదా చేయవచ్చు. ఇది కరువు పరిస్థితులను కూడా తట్టుకునే శక్తిని కలిగి ఉంది. అధిక నత్రజని వినియోగ సామర్థ్యం కలిగి ఉండటం వల్ల ఎరువుల వాడకం తగ్గించవచ్చు. దీని కాండం గట్టిగా ఉండి పంట పడిపోకుండా (పడిపోవడం) తట్టుకుంటుంది. తక్కువ కాల వ్యవధి పర్యావరణానికి మేలు చేస్తూ మీథేన్ వంటి హరితగృహ వాయువుల ఉద్గారాలను తగ్గిస్తుంది. వరి నాణ్యత విషయంలో, ఇది సాంబ మసూరి యొక్క మంచి గింజ, వంట నాణ్యతను నిలుపుకుంది. ఇక పూసా డీఎస్టీ రైస్ 1 వంగడం కరువుతో పాటు నేలలోని అధిక లవణీయతను (ఉప్పదనం) సమర్థవంతంగా తట్టుకోగల లక్షణాన్ని కలిగి ఉంది. డీఎస్టీ జన్యువును సవరించడం ద్వారా ఈ లక్షణాన్ని సాధించారు. దీనిని కరువు ప్రభావిత ప్రాంతాలు, లవణీయత కలిగిన నేలలు లేదా తీర ప్రాంతాలకు అనుకూలంగా అభివృద్ధి చేశారు. ఒత్తిడితో కూడిన (లవణీయత, కరువు) పరిస్థితుల్లో సాగు చేసినప్పుడు ఇది మూల వంగడం ఎంటీయు 1010 కంటే గణనీయంగా ఎక్కువ దిగుబడినిచ్చింది (దాదాపు 9.66% నుండి 30.4% వరకు). ఈ వంగడం కూడా ఎంటీయు 1010 యొక్క సన్న గింజల నాణ్యతను కలిగి ఉంది. ఈ రెండు వంగడాలు తక్కువ ఎరువులతో పెరిగే సామర్థ్యం, తక్కువ కాల వ్యవధి వల్ల మీథేన్ వంటి హరితగృహ వాయువుల ఉద్గారాల తగ్గింపు వంటి పర్యావరణ ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి.

**రైతులకు, దేశానికి ప్రయోజనాలు:**

అధిక దిగుబడి రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. కరువు, లవణీయత వంటి వాతావరణ సవాళ్లను తట్టుకునే వంగడాలు పంట నష్టాన్ని తగ్గించి, రైతాంగానికి భరోసాను ఇస్తాయి. నీటి వినియోగం తగ్గడం, పర్యావరణ హితమైన సాగు పద్ధతులు భవిష్యత్ తరాలకు వనరులను సంరక్షించడంలో సహాయపడతాయి. పెరుగుతున్న జనాభాకు ఆహారం అందించడానికి, దిగుబడిని పెంచడం తప్పనిసరి. ఈ కొత్త వంగడాలు ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

-జనక మోహన రావు దుంగ
ఫోన్ : 8247045230

## పూర్తి వైద్య చికిత్స లేని తలసేమియాను
# అదుపులో ఉంచుకోవడమే ఏకైక మార్గం !

**(08 మే "అంతర్జాతీయ తలసేమియా దినం" సందర్భంగా)**




అనువంశిక రక్త రుగ్మతగా గుర్తించబడిన తససే మియా వ్యాధితో దాదాపు 3.4 శాతం ప్రపంచ జనాభా బాధపడుతున్నట్లు అంచనా. భారత్‌లో ప్రతి ఏట పది వేలకు పైగా పిల్లలు తలసేమియా వ్యాధి బారిన పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తలసేమియా వ్యాధిగ్రస్థుల్లో తరుచుగా హీమోగ్లోబిన్ శాతం తగ్గడం, త్వరగా అలసిపోవడం కనిపిస్తుంది. వ్యాధి తీవ్రత మరింత పెరిగితే రక్తహీనత ఏర్పడి రక్త మార్పిడి ద్వారా రక్తాన్ని అందించడం చేయవలసిన అత్యవసర పరిస్థితులు కూడా వస్తాయి. తలసేమియాకు పూర్తి వైద్య చికిత్స లేదు, కాని వ్యాధి అదుపులో ఉంచుకోవడం మాత్రమే మన చేతిలో ఉందని తెలుసుకోవాలి.

**అంతర్జాతీయ తలసేమియా దినం-2025 ఇతివృత్తం:**

తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ చొరవతో 1994లో ఏర్పడిన అంతర్జాతీయ తలసేమియా దినం రోజున వ్యాధిగ్రస్తులకు, సహాయకులను తగు అవగాహనలు కల్పించడం, వ్యాధి లక్షణాలను వివరించడం, వైద్య సూచనలు తీసుకోవడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. తలసేమి యా రోగుల్లో అవగాహన పెంచడం, ఆత్మవిశ్వాసం ఇవ్వడం, తగు చేయూతలను ఇవ్వడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 08 మే రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ తలసేమి యా దినం (ఇంటర్నేషనల్ తలసేమియా డే)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. అంతర్జా తీయ తలసేమియా దినం-2025 ఇతివృత్తంగా "టుగెదర్ ఫర్ తలసేమియా : యునైటింగ్ కమ్యూనిటీస్, ప్రియారిటైజింగ్ పేషంట్స్" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది.

**పూర్తి చికిత్స లేకపోయినా, అదుపులో ఉంచుకోవచ్చు:**

అనువంశిక వ్యాధి కావడంతో పెళ్లికి ముందు జంట తలసేమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవడం ఒక ఉత్తమ మార్గంగా గుర్తించాలి. తలసేమియా రోగులు పోషకాహారం తీసుకోవడం, శారీరక శ్రమను వైద్యుల అనుమతుల మేరకు చేయడం, సాధారణ పిల్లలకు టీకాలు ఇప్పించడం, రోగులకు అవగాహన కల్పించడం నిరంతరం కొనసాగాలి. ఎముకల బలహీనత, గుండె సంబంధ సమస్యలు, యెల్లో చర్మం, పిల్లల్లో పెరుగుదల మందగించడం, కడుపు వాపు, ముదరు రంగులో మూత్రం రావడం లాంటి లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. వ్యాధిగ్రస్తుల్లో కాలేయం, నుదురు, చెంపలు, ప్లీహం వాపు లాంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. తలసేమియా రోగుల్లో కామెర్ల వ్యాధి కూడా సోకే ప్రమాదం లేకపోలేదు. అనువంశిక రక్త రుగ్మత అయిన తలసేమియాకు సరైన చికిత్స లేనప్పటికీ, వ్యాధి అదుపు చేయడంలో వైద్య చికిత్సలు దోహదపడతాయని తెలుసుకోవాలి. ఎర్ర రక్త కణాల్లో లోపం వల్ల ఏర్పడిన తలసేమియా వ్యాధి ఆల్ఫా, బీటా, డెల్టా అనబడే మూడు రకాల తలసేమియాలు కనిపిస్తాయి. తలసేమియా రకాన్ని బట్టి వ్యాధి చికిత్సలు వేరు వేరుగా ఉంటాయి. అంతర్జాతీయ తలసేమియా దినం వేదికగా పౌర సమాజం తలసేమియా రోగులకు తగు ధైర్యాన్ని అందించడం, ఆపన్నహస్తాల గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యంగా భావిద్దాం, తలసేమియా మరణాలను కట్టడి చేద్దాం.

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి

**-కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**





**నర్సంపేట :** రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాక్ ఉగ్రవాద కేంద్రాలను సమాధి చేయాలి

**-ఎంపీ రవిచంద్ర**



**కాశీబుగ్గ :** ఉగ్రవాద స్థావరాలను నేల మట్టం చేయాలి, ఉగ్రవాదు లను తుద ముట్టించాలి అమా యకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టు కున్న ఉగ్రవాదుల శిబిరాలపై మన రక్షణ దళాలు చేపట్టిన చర్యలకు సెల్యూట్ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన ముష్కరుల నిర్మూలన చర్యలు దిగ్విజయంగా ముగియాలి రాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.

## విద్యార్థులకు ఘన సన్మానం



**పాలకుర్తి :** 2025 పాసైన వావిలాల గ్రామ ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరికీ మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పోతుగంటి నరసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనమైన సన్మానం చేయడం జరిగింది. ప్రథమ స్థానం పొందిన మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పాము శృతి (562 మార్కులు)కి రూ. 6000 రెండవ స్థానం(557) పొందిన శీలా వైష్ణవి కి రూ.5000 మూడవ స్థానం పొందిన పెకటోజు శ్రీనిధి(525)కి రూ. 4000 మరియు 500 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.500 చొప్పున మరియు శాలువాలతో తల్లిదండ్రులతో పాటుగా విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ సంతోష్ రెడ్డి ఆబ్కారీ శాఖ పాలకుర్తి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలకుర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి కొనుకటి రాణి యాకూబు రెడ్డి గారు 3000 రూపాయల అందజేశారు అలాగే దోపతి రామ్ రెడ్డి గారు 5000 రూపాయలు అందజేశారు.ముఖ్యఅతిథిగా ఆబ్కారీ శాఖ పాలకుర్తి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని భవిష్యత్తులో సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తుపదార్థాలు జోలికి వెళ్లకూడదని అన్నారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 100% ఫలితాలతో ఇంతకుముందు(2003- 04 బ్యాచ్ చిక్కుడు ప్రభాకర్ 534 మార్కులు సాధించాడు) ప్రస్తుతం పాము శృతి(562 మార్కులు), శీల వైష్ణవి 557 మన పాఠశాలలో మార్కులు సాధించారని మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు . మన పాఠశాలలకు ఏ అవసరమైన నేనున్నానని అన్నారు . విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి రావాలని గంట రవీందర్ కోరారు . ప్రధానోపాధ్యాయులునర్సయ్య మాట్లాడుతూ ఈ సమ్మర్ సెలవులు కూడా విద్య కొరకు ఉపయోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్ ,కొండయ్య ,నీలకంఠం, తల్లిదండ్రులు ,మాజీ ఎస్ఎంసి చైర్మన్లు శీలా లింగయ్య, కూనబోయిన కుమార స్వామి, ప్రాథమిక పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి మద్దుతుగా టపాసులు పేల్చిన బీసీ హక్కుల సాధన సమితి



**నల్లబెల్లి:** పాకిస్తాన్ టెర్రరిస్టులు పహల్గాంలోకి అక్రమంగా చొరబడి 26 మంది భారతీయులను కిరాతకంగా హతమార్చిన పాక్ టెర్రరిస్టుల స్థావరాలను ఇండియన్ ఆర్మీ ధ్వంసం చేసినందుకు ఇండియన్ ఆర్మీకి మద్దుతుగా నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో మత సామరస్యాన్ని దెబ్బ తీయాలని చూస్తున్న పాక్ ఆటలు సాగవనీ అన్నారు, ఇండియా ఆర్మీ జిందాబాద్, పాక్ ఉగ్రవాదం నశించాలి,దేశం సమైక్యత సమగ్రత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమాన్ని మండల కన్వీనర్లు మేడిపల్లి రాజు, పాండవుల రాంబాబు,నానెబోయిన నరేష్ ,లక్ష్మణ్,బొడిగె సిద్ధు,వైనాల మధు, సద్దాం,భూస కుమారస్వామి ,కడియాల క్రాంతి, బొడిగె నారాయణ స్వామి, తొ పాటు ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు పరికి కోర్నేలు,బీజేపీ నాయకులు తడక అశోక్, రేవూరి నర్సింహ రెడ్డి,కోఠి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి వేణు , నన్నే సాహెబ్,కొనకటి వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి పై కేసు నమోదు



**నల్లబెల్లి :** మండలంలోని ముచ్చిం పుల తండా కి చెందిన వ్యక్తి గుగులోతు నరేష్ కుమార్ తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని తనకు వచ్చినటు వంటి ఇల్లును ముచ్చింపుల తండా కి చెందిన కాంగ్రెస్ నాయకులే రాకుండా చేయించారాని కాంగ్రెస్ నాయకులను ఇష్టం వచ్చినట్లు భూతు మాటలు తిట్టుతు, నాకు ఇందిరమ్మ ఇంటిని రాకుండా చేసినటువంటి వారిని అంతు చూస్తానని బెదిరిస్తూ, ప్రజల మధ్య, ఇతర పార్టీల మధ్య వర్గ విబేధాలు సృష్టిస్తూ ప్రజలలోనూ, రాజకీయ పార్టీల మధ్య కక్ష్యాలు ప్రేరేపించి, ప్రజా శాంతి భద్రతలకు విగాతం కలిగించి రెచ్చగొట్టేవిధంగా తప్పుడు ఆరోపణలతో ప్రచారం చేసిన ముచ్చింపుల తండా కి చెందిన గ్రామ వాట్సాప్ గ్రూపులలో పంపిన గుగులోతు నరేష్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వి గోవర్ధన్ అన్నారు

## పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు



**పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం శివం గార్డెన్లో పత్రికా విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చాపాక డాక్టర్ రాపాక శ్రీశైలం మాట్లాడుతూ ..పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో పక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇదివరకే ఇండ్లు ఉన్నవారికి అనర్హులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి అని,ఈక్రమంలో ఈ విషయాన్ని బహుజన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో అవకతవకలకు అవకాశం లేదని ప్రచారం చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం మరో విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది అని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరిగిన విధానాలను చూస్తుంటే అసలైన అర్హులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు వారి అనుచరులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా ఇప్పటికే రికార్డులలో స్పష్టంగా కనబడుతుందని ఈ విషయంపై ఉన్నతాధికారులు జిల్లా స్థాయి నుంచి ప్రత్యేకంగా విచారణ చేపట్టి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా అందివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి పల్లి యాదగిరి తొర్రూర్ మండల ప్రెసిడెంట్ ఈదునూరి శ్రీకాంత్, బండి పెల్లి రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన



**పోచమ్మ మైదాన్ :** వివేకానంద కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వసతి భవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈరోజు జగద్గురు కాలజ్ఞానకర్త భూత భవిష్యత్ వర్తమానాలను ప్రపంచానికి కొన్ని వందల సంవత్సరాల క్రితమే తెలియజేసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332 వ ఆరాధన సందర్భంగా భక్తులకు ప్రజలకు పులిహోరన్న , అన్న ప్రసాదము , మజ్జిగ పంపిణీ చేశారు . ఆయన మాట్లాడుతూ గొప్ప ఆధ్యాత్మిక సామాజిక సేవా సంఘసంస్కర్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు అని అనేక మహిమలు చూపి ప్రజలకు తత్వ జ్ఞానబోధలు చేసిన తపోసంపన్నులని తెలియజేశారు. ట్రస్ట్ మరియు పరపతి సంఘాలు చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ముస్లిం మతస్థుడైన సిద్దయ్యను, మాదిగ కులస్తుడైన కక్కయ్యను చేరదీసి , కుల మతాలకు అతీతంగావారికి ఆత్మ బోధను చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడోజు సదానందాచారి , ఉప్పునూతల నారాయణ చారి ,మాజోజు శ్రీ నివాస్ , బాలోజు శ్రీ నివాస్ , సోల్లేటి రాఘవ చారి , పోలోజు శంకరాచారి , మారేడోజు కృష్ణ మూర్తి , సిద్ధోజు వీరబ్రహ్మం , శ్రీ రామోజు కుమారస్వామి , ట్రస్ట్ ముఖ్య సలహా సభ్యులు రాం పెల్లి శ్రీ నివాసా చారి , సలేంద్ర బిక్షపతి , రవీంద్ర చారి , మరేడోజు బిక్షపతి , వేమునూరి సురేష్ , నరేందర్ , బెజ్జంకి రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు




**ఎల్కతుర్తి :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి పథకంలో భాగంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస పథకంలో బ్యాంకు లింకేజీ తో కూడిన సిబిల్ స్కోర్ విధానం తప్పనిసరి నిబంధనను చేర్చడం మూలంగా లక్షల మంది నిరుపేద యువకులు అవకాశం కోల్పోతారని ఆందోళన చెందుతున్నారు రాష్ట్రంలోని అనేక కుటుంబాల్లో ఏదో ఒక రూపంలో బ్యాంకు రుణాలు తీసుకొని అనేక కారణాల వలన సకాలంలో చెల్లించకపోవడం వలన వారికి సిబిల్ స్కోర్ తక్కువ ఉండే అవకాశం ఉంటుంది ఈ నిబంధన వల్ల లక్షల మంది యువతకు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకంలో చేస్తున్న ఆర్థిక సహాయం బ్యాంకు లింకేజీ మూలంగా నిరుపేద యువకులు అవకాశం కోల్పోతున్నారు అని అన్నారు ప్రభుత్వం పునరాలోచించి బ్యాంకు లింకేజీ లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి నేరుగా యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలన్నారు అదేవిధంగా గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులందరినీ సబ్సిడీ రుణం మంజూరు చేయకుండానే తొలగించడం జరిగింది ప్రభుత్వం వారందరికీ రాజీవ్ యువ వికాస పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు నిరుపేద యువకులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం నిబంధనలు సరళతరం చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు

## ఘనంగా పాలకుర్తిలో వాసవీ మాత జయంతి వేడుకలు

**-పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**-మహిళల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు వడి బియ్యం కార్యక్రమం**






**పాలకుర్తి:** -5-2025, వైశాఖ శుద్ధ దశమి రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని పాలకుర్తి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ ఆదేశానుసారం పట్టణ శాఖ అధ్యక్షుడు రాపాక రఘు మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవితం ప్రతి భారతీయునికీ ప్రేరణ. ఆమె అహింసా మార్గం, ధర్మపరాయణత, త్యాగస్వభావం ఇవన్నీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. వాసవీ మాత దేవత మాత్రమే కాదు, ఆర్యవైశ్య కుల గౌరవమూర్తి కూడా ఆమె చూపిన మార్గం సామాజిక సమతా బోధనకు ఆధారం.ఈ పుణ్యదినాన, మన యువత వాసవీ తత్వాన్ని తెలుసుకుని, సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆమె ఆదర్శాలను అనుసరిస్తూ, మన సంస్కృతిని, ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పూజల అనంతరం చివరగా, వాసవి మాత ఆశీస్సులతో అందరి జీవితాలు శాంతిమయంగా, సౌభాగ్యవంతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు చారగొండ్ల సదానందం,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిదర జగదీశ్,రాపాక సత్యనారాయణ,తమ్మి కృష్ణమూర్తి, బోనగిరి రంగయ్య,బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్,బోనగిరి విద్యాసాగర్, రాపాక విజయ్,చారగొండ్ల శివ,మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటేశ్వర్లు, తమ్మి రాంబాబు,పబ్బ సంతోష్, నంగునూరి మహేష్, రాపాక అనిల్,మాధంశెట్టి భాస్కర్, ఆరూరి రవి,బోనగిరి రమాదేవి, ఇమ్మడి వీరమణి, బొగ్గారాపు దివ్యజ్యోతి, నాగమళ్ళ వనిత,రాపాక రజిత, అల్లాడి వాసవి,అన్నపూర్ణ, మౌనిక మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మండల మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు మండల యువజన ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను హత్య చేయడమే బిజెపి లక్ష్యమా




**శాయంపేట:** అడవులలోని వనరులను మరియు ఖనిజ సంపదను సంపన్నులకు ధార దత్తం చేసేందుకే ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను హత్య చేసి కోట్లాది రూపాయల ఖనిజ సంపదను సహజ వనరులను దోచుకోవడమే బిజెపి లక్ష్యమని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం లో భాగంగా కర్రెగుట్టలలో బలగాలను మోహరించి ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కర్రె గుట్టల నుండి కేంద్ర బలగాలని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఎంతటి సమస్య అయినా చర్చల ద్వారానే పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు అరికిల్ల దేవయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకుడు చింతల భాస్కర్, బీసీ రాజాధికార సమితి జిల్లా నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఊదాటి శ్రీను, కూకటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బరిలో రాజనాల శ్రీహరి



**పోచమ్మ మైదాన్ :** సీనియర్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్. బుధవారం కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు. రాజనాల శ్రీవారిని కలిసి. మీరు ప్రజల మనిషి. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు. అందించారు. కరోనా టైములో పేద ప్రజలకు. నిత్యావసర సరుకులు అం దించారు. తూర్పు ప్రజలకు అండగా నిలిచారు. ప్రాణాలు లెక్కచేయకుండా కరోనా బారిన పడిన ప్రజల దగ్గరికి వెళ్లి పరామర్శించాడు అందుకే మీలాంటివారు తూర్పుకు అధ్యక్షులు కావాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## వైభవంగా బొడ్రాయి పున: ప్రతిష్టాపన మహోత్సవం



**దామెర :** మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి , పోతరాజు స్వామి , బొడ్రాయి పున:ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గ్రామంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిరోజు గ్రామ తోరణ బంధనం చేపట్టారు. బొల్లం సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో గ్రామస్తులు నెరేళ్ల కొటేశ్వర్ రెడ్డి, నేరేళ్ల కమలాకర్ రెడ్డి ,దండు విజేందర్, శ్రీనివాస్ చిలువేరు. రాజు, చిలువేరు రాజేందర్, తోట. లక్ష్మణ్ గుమ్మడికాయలు, కొబ్బరికాయలు కొట్టి బంధన కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం,మహిళలు మంగళ హారతులు ,పాలు పెరుగు ,కోబ్బరికాయలు గ్రామ దేవతలకు సమర్పించి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం పోచమ్మ విగ్రహాన్ని కదిలించి ప్రత్యేక పూజలు జరిపి భక్తులు ప్రజలు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రి చేరాలు, బండారి ప్రవీణ్, రావుల రాజయ్య, గణిపాక బిక్షపతి, కామగోని సునీల్, తోట నాగరాజు , బండారి ప్రదీప్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# యుద్ధ సమయంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

● యుద్ధ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఇన్స్పెక్టర్ శ్రీనాథ్


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శామీర్ పేట పోలీసులు


శామీర్‌పేట్‌సీఐ(శ్రీనాథ్

శామీర్‌పేట : శామీర్‌పేట పోలీసులు యుద్ధ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కార్యక్రమం చేపట్టినారు. భారతదేశం పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రజల్లో అప్రమత్తతను పెంపొందించేందుకు అత్యవసర పరిస్థితులలో సురక్షితంగా ఉండేందుకు శామీర్‌పేట పోలీసులు బుధవారం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించారు. సాయంత్రం 4:00 గంటల నుండి 4:30 వరకు జరిగిన ఈ డ్రిల్‌లో, సైరెన్‌లతో కూడిన పోలీసు వాహనాలు ముఖ్యమైన ప్రాంతాలలో తిరిగి అత్యవసర హెచ్చరికల శబ్దాలను అనుకరించాయి. ఈ శబ్దాలతో ప్రజలు అలాంటి పరిస్థితులలో వచ్చే హెచ్చరికల శబ్దాల పరిచయాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా, పోలీసులు ప్రజలకు ఈ క్రింది ముఖ్యమైన సూచనలు చేసినారు. 1. సమీపపు సురక్షిత స్థలాలను గుర్తించడమెలా, వెంటనే రక్షణ కోసం ఎలా స్పందించాలో వివరించారు. 2. తక్షణమే ఆశ్రయం పొందండి – బహిరంగ ప్రదేశాల నుంచి దూరంగా వెళ్లి, బలమైన భవనం లేదా భూమికి అడుగున ఉన్న ఆశ్రయం వెతకండి. 3.సమాచారాన్ని తెలుసుకోండి – టీవీ, రేడియో లేదా ప్రభుత్వ యాప్‌ల ద్వారా అధికారిక సమాచారం చూసుకుంటూ ఉండండి. 4.వదంతులను నమ్మకండి – ఫేక్ న్యూస్ లేదా అప్రమాణిత సమాచారంపై ఆధారపడకండి. అధికారిక సమాచారం మాత్రమే ఫాలో అవ్వండి. 5. పరికరాలు ఆపేయండి – ఇంట్లో ఉంటే, విద్యుత్ పరికరాలు, గ్యాస్, స్టౌవ్‌లు లేదా ఫైర్‌ప్లేస్‌లాంటి తెరిచి ఉండే మంటలను ఆపేయండి. 6.సురక్షితం అనిపించే వరకు అక్కడే ఉండండి – అధికారులు ప్రమాదం తొలగిందని చెప్పే వరకు మీ ఆశ్రయంలోనే ఉండండి. 7.బయట చిక్కుకుపోతే – ఆశ్రయం దొరకని పరిస్థితిలో, కిందకు వాలిపోవాలి, తక్కువ స్థాయి ప్రాంతంలో నేలపై పడి ఉండాలి. 8. లైట్లు ఆపేయడం – శత్రువులు గుర్తుపట్టకుండా ఉండటానికి వీధి లైట్లు, భవనాల లైట్లు, ప్రకటనల లైట్లు ఆపేయాలి. 9.కిటికీలు కప్పేయడం – ఇళ్లలో, షాపుల్లో వెలుతురు బయటకు రావకుండా గుడ్డలు పెట్టాలి. 10.ప్రధాన సదుపాయాలు దాచిపెట్టడం – పవర్ స్టేషన్లు, టవర్స్ లాంటి ముఖ్యమైన జాగాలను కప్పి, లక్ష్యంగా పడకుండా చూడాలి. అదేవిధంగా, ప్రజల కోసం ప్రాథమిక ప్రథమ చికిత్స, ప్రభుత్వ బంకర్ల వాడకం, అత్యవసర పరిస్థితులలో శాంతంగా ఉండి అధికారుల సూచనలను పాటించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు అధికారిక ప్రభుత్వ సమాచారం మీదనే ఆధారపడాలని, అసత్య ప్రచారాలను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా శామీర్‌పేట, పోలీస్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ మాట్లాడుతూ.. "అప్రమత్తత అనేది అత్యంత ముఖ్యమైనది. ఏ పరిస్థితి వచ్చినా ప్రజలకు ఏమి చేయాలో, ఎక్కడికి వెళ్లాలో, ఎలా సురక్షితంగా ఉండాలో తెలిసి ఉండేలా చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. శామీర్‌పేట పోలీసులు ప్రజల భద్రత పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని, మరియు నిర్ధారణ లేని సమాచారం పంచుకోవడం నివారించాలని సూచించారు.

## ఎస్ఐ కుమారుడిని అభినంచిన సీపీ


ఎస్ఐ కుమారుడుని అభినందిస్తున్న సీపీ

హసన్‌పర్తి : హసన్ పర్తి సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ కుమారుడు మాస్టర్ అక్షిత్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. రవీంద్ర నాథ్ ఠాగూర్ రాసిన 'వేర్ ది మైండ్ ఈజ్ విత్ అవుట్ ఫియర్' అనే రచనను మూడు నిమిషాల పది సెకండ్లలో ఏడు బాషలల్లో అనర్గళంగా చెప్పి మాస్టర్ అక్షిత్' ఇండియా బుక్ అఫ్ రికార్డు'లో స్థానం సాధించారు. దీంతో ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని బుధవారం వరంగల్ పోలీస్ కమీషనరేట్‌లో మాస్టర్ అక్షిత్‌కు సీపీ సన్ ప్రీత్ సింగ్ అందజేసి అభినందించారు.

## మాజీ ఆర్మీ జవాన్ మృతి

● నివాళులు అర్పించిన అధికారులు



శామీర్ పేట్ : సైనికునిగా దేశానికి విశిష్ట సేవలందించిన ఆర్మీ జవాన్ గణపురం శ్యామ్(51) అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. తూముకుంట మున్సిపాలిటీ దేవరాయంజాల్ కు చెందిన గణపురం శ్యామ్ ఇటీవల అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జమున మృతి చెందారు. ఆర్మీ అధికారులు, జవాన్ లు పాల్గొని సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అందరితో కలగొలుపుగా ఉంటు సేవలందించటం లో ముందుండే మాజీ జవాన్ శ్యామ్ మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ) నల్గొండలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



నల్లగొండ : ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల (స్వ) నల్గొండలో 2025–2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కళాశాల అన్ని సౌకర్యాలు కలిగి పిహెచ్డి, నెట్, సెట్ లాంటి అర్హత కలిగి అనుభవజ్ఞులైన కళాశాల బోధన సిబ్బంది, డిజిటల్ వర్చువల్ క్లాస్ రూమ్ లు మాత్రమే కాకుండా విశాలమైన తరగతి గదులు, అత్యాధునికమైన లాబరేటరీలు, పూర్తిగా డిజిటలైజేషన్ చేయబడి 25 వేల పైచిలుకు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చెందిన పుస్తకాలే కాకుండా ఉర్దూ మీడియం విద్యార్థినులకు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండలో ప్రథమ సంవత్సరంలో చేరుటకు మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరారు. కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ, చదువుతోపాటు విద్యార్థులకు అతిపెద్ద జిమ్, క్రీడా ప్రాంగణం, ఉచిత బస్సు పాస్ సౌకర్యం తో పాటుగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థినులకు హాస్టల్ సదుపాయం కూడా అందుబాటులో ఉన్నదని, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు ఆసక్తిగల విద్యార్థులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని కళాశాలలో చేరి తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. వివరాలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు గారు దోస్త్ అడ్మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్ (7799910222), కళాశాల అడ్మిషన్ మెంబర్ డాక్టర్ జబీన్ (7799668960), కళాశాల దోస్త్ టెక్నికల్ సిబ్బంది రమేష్ (9491662435), నవీద్ (7013221372) మొబైల్ నెంబర్ లపై సంప్రదించాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



నర్సింహులపేట: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నర్సింహులపేట మండలం వంతడుపలలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, చైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఎఫెక్యూ నామ్స్, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేవిధంగా సంబధిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.రవాణా చేయు సందర్భంలో లారీలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ ఏలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తాసీల్దార్ సిహెచ్ నాగరాజు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, డిప్యూటీ తాసీల్దార్ సుధాకర్ నాయక్, ఆర్ఐ అఖిల్, సీసీ బీముడు, మహిళా సంఘాల సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



మేడ్చల్ : ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు మేడ్చల్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రావణ్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు అయ్యప్ప కామన్ నుండి ఊరేగింపుగా గంగ జలా కలశాలతో పాటు పంచామృతలను అయ్యప్ప ఆలయం వరకు తీసుకు వచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, అమ్మవారి జీవిత చరిత్ర అష్టోత్తరం పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో కూర్చున్న భక్తులకు అమ్మవారి విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అందచేశారు. పూజలో కూర్చున్న భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. అనంతరం అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంచే శోభాయాత్ర అయ్యప్ప ఆలయం నుండి ప్రధాన విధుల గుండా కోలాట కార్యక్రమాలతో అంగరంగా వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి గోలి శ్రీధర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సఖిలం వెంకటేష్, కోశాధికారి యాద రాంచందర్, మహిళ అధ్యక్షురాలు సంగీత, ప్రధాన కార్యదర్శి సవిత, కోశాధి కారి సునీత, యూత్ అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి నాగేష్, కోశాధికారి



## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని అలంకార్ రోడ్డులో సూర్యాపేట పట్టణ స్వర్ణకారులు సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 18వ ఆరాధన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కా లజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు.వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఆనాడే బ్రహ్మంగారు చెప్పారని అంటూ ప్రజలు నేటికీ గుర్తు తెచ్చుకుంటారని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఆయన బోధనలు మార్గదర్శనమని అన్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తొగటి మురళీ, పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి,రాష్ట్ర సలహాదారులు నారాయణదాసు రామాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాణాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అనుముల బ్రహ్మచారి, నాయకులు తాడూరి నరసింహచారి, తంగేళ్లపల్లి నరసింహచారి, తొగిటి భార్గవాచారి, దాసోజు సుధాకర్, వుల్లి సుధాకర్, కందుకూరి రమేష్, భాస్కరాచారి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగోతు లచ్చీరాం నాయక్ 9వ వర్ధంతి


లచ్చిరాం నాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గాలి రవికుమార్ గౌడ్

గుర్రంపోడు : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ ఆంగోతు లచ్చీరాం నాయక్ మహారాజ్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,వడిత్య రంజానాయక్, వడిత్య యాదగిరి నాయక్,లచ్చీరాం నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులను చైతన్య పరుస్తూ గిరిజనుల వంశ కీర్తి కిరీటంగా నిలిచి వారికి మార్గదర్శకుడిగా ఆంగోతు లచ్చీరాం నాయక్ తన జీవితకాలమంతా గిరిజన సాంప్రదాయ సంస్కృతి రక్షణకు పాటుపడిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రమావత్ పాండు నాయక్, రమావత్ జగన్ నాయక్,వడిత్య రాజు నాయక్,వడిత్య రాము నాయక్,వడిత్య నరేష్ నాయక్, రావుల ఏడుకొండలు(టీ.కే)గౌడ్, రావుల శ్రీనివాస్(టీ.ఎస్)గౌడ్, ఇటికాల శ్రీనివాస్,బుషిపాక శ్రీనివాస్,పులకరం సత్యనారాయణ,బొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు





సూర్యాపేట : పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతి, శ్రీ నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహం కు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీ లలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు సింగరీ కొండ సురేందర్ ఈగ వెంకటేశ్వర్లు కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు సింగిరి కొండ రవీందర్, మీలా వాసుదేవరావు తోట శ్యాం ప్రసాద్ గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి,చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కు మల్ల కృష్ణ,పబ్బతి వేణుమాధవ్ బచ్చు పురుషోత్తం,మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత,గుండా సుధా మాధురి,జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల,మిట్టపల్లి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన బోడ స్వామి


మంద కృష్ణ మాదిగను సన్మానిస్తున్న దృశ్యం

నల్లగొండ : హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద కు వచ్చిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ చైర్మన్ నాగరిగారి ప్రియతమ్ ను శాలువాతో సన్మానించిన ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ బోడ స్వామి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ పత్తి కుమార్ చిరుమర్తి ఉపేందర్ గాదే రాజ్ కుమార్ పరమేష్ రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన గాలి రమేష్ బాబు,రజినీ బాబు సోదరులు


చిన్నారి శాన్విక ను ఆశీర్వదిస్తున్న గాలి రమేష్ బాబు రజినీ బాబు సోదరులు

గుర్రంపోడు : గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన తగుళ్ల మల్లేష్ కుమార్తె శాన్విక మొదటి పుట్టినరోజు వేడుక బుధవారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి రమేష్ బాబు, గాలి రజినీ బాబు సోదరులు హాజరై చిన్నారి శాన్విక ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ గౌడ్,రావుల (పుల్లయ్య)సైదులు గౌడ్,జాల నరసింహ,పోలేపల్లి రవి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

- గుర్తించిన బాల కార్మికులకు నాణ్యమైన విద్య, హాస్టల్ వసతి కల్పించాలి
- కార్మికులకు కనీస వేతనము అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట టౌన్ మే: 07 :** అధికారులందరు సమన్వయము చేసుకుంటూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలిమినేషన్ &ఎరాడికేషన్ ఆఫ్ చైల్డ్ & ఆడాలసెంట్ లేబర్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలని పనులలో పెట్టుకుంటే యజమానులపై కేస్ తో పాటు జరిమానా వేసే చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే 15 రోజులలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలలో, దుకాణాలలో ఉన్న బాల కార్మికుల్ని గుర్తించాలని అలాగే మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్స్, టాక్స్ వసూలు, శానిటేషన్ వేసేటప్పుడు దుకాణాలలో బాల కార్మికులని గుర్తించాలని, గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు ద్వారా గుర్తించి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కి వివరాలు తెలిపితే బాల కార్మికుల్ని బడిలో చేర్పించి, వారికి హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది తల్లి దండ్రులకి పిల్లలను వ్యవసాయ పనులకి తీసుకెళ్లకుండా అవగాహన కల్పించి బడిలోచదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ నిర్వహించినప్పుడు గుర్తించిన పిల్లలను వైద్య ఆరోగ్య శాఖ కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యం నింపి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వారు ద్వారా పునరావాసం కల్పించాలని తెలిపారు.ఇటుకబట్టీల వారు ఫ్యాక్టరీ చట్టం ప్రకారం కార్మిక శాఖ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కార్మికులు ఎంత మంది ఉన్నారు,వారి ప్రాంతం వయస్సు లకి సంబంధించిన వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే తనిఖీ లు చేపట్టలని, బొగ్గు బట్టీలపై అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు.సంచార జాతులకి సంబంధించిన వారి పిల్లలను, ఇటుక బట్టి లకి వారి చిన్న పిల్లలను అంగన్వాడీ సెంటర్ లకు నుండి రేషన్ ఇప్పించాలని, 5-18 సం. ల పిల్లలను వెల్ఫేర్ హాస్టల్స్ లో చేర్పించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్ జూలై లో నిర్వహించే ముందు జూన్ లో మరోసారి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని అన్నారు.బాల కార్మికులు,మానవ అక్రమ రవాణా లాంటివి జిల్లాలో తీవ్రమైన విషయాలుగా పరిగణించి అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ సూర్యాపేట జిల్లా ను బాల కార్మికులు లేని జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ఎ ద్వారా చదువుకోవటం పిల్లల ప్రాథమిక హక్కు అని బడి ఈడు పిల్లలని బడిలో ఆడుతూ పాడుతూ చదువుకునేలా జీవితంలో ఉన్నత స్థితి చేరుకునేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు.అన్ని శాఖల జిల్లా అధికారులు అలాగే ప్రభుత్వ ఉద్యోగులు వారి పని వేళలో గాని ఇతర సమయములలో గాని ఎవరైనా బాల కార్మికులను గుర్తించినచో వెంటనే స్పందించి కంప్లైంట్ చేయడము లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇచ్చి బాల కార్మిక నిర్మూలనలో పాల్గొంటాము అని ప్రతిజ్ఞ చేయాలని, అట్టి ప్రతిజ్ఞ ను పాటించాలని అన్నారు. డిజిటల్ మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తం లో ప్రచారం నిర్వహించాలని సూచించారు.సహాయ కార్మిక కమిషనర్ అరుణ మాట్లాడుతూ చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ (అరికట్టడం మరియు నియంత్రణ) చట్టం 1986 సవరణ చట్టం 2016 ప్రకారం సెక్షన్ 3 మరియు సెక్షన్ 3 (ఏ) ప్రకారము 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టు కోకుండా ఆర్ టి ఈ ఆక్ట్ 2009 ప్రకారము నిర్బంధ ఉచిత విద్య అందించాలని అలాగే 14 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎటువంటి ప్రమాదకర వృత్తులలో పనులలో లేదా తయారీ పనులలో నియమించి కూడదని నియమించినచో సెక్షన్ సి ఎల్ పి ఆర్ 1986 మరియు 2016 సెక్షన్ 14 అండ్ సెక్షన్ 14 (ఏ) ప్రకారము కనిష్టముగా 1 సంవత్సరము వరకు గరిష్టముగా (3) సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు 10,000 నుండి 50,000 ల రూపాయల వరకు జరిమానాతో పాటు ఈ రెండిటిని కూడా విధించవచ్చు అని అన్నారు.డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రవి కుమార్ మాట్లాడుతూ 2023 మరియు 2024 సంవత్సరములో ఆపరేషన్ స్మైల్ అండ్ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా మొత్తం చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ 197 మందిని రెస్క్యూ చేసి రీహాబిలిటేషన్ చేయడం జరిగిందని తెలిపారు.నాన్ మస్టర్ రోల్ (యన్ యం ఆర్ ) కార్మికులకు ప్రభుత్వ శాఖ లో కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్ లో పని చేస్తున్న వారికి కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి వేతనం స్వీకరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. రోజుకి కనీసం అన్ స్కిల్డ్ కార్మికులకు 513,సెమీ స్కిల్డ్ కార్మికులకు 606,స్కిల్డ్ కార్మికులకు 743 రూపాయలు కనీస వేతనం కింద ధరలను స్వీకరించాల్సి ఉందని ఈ వేతన ధరలు 1-4-2024 నుండి 31-3-2026 వరకు అమలులో ఉంటాయని ఈ వేతన ధరలు అందరు అధికారులు తమ పరిధిలో అమలు చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపిఒ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ రమణ రావు,డి ఎం హెచ్ ఓ కోటాచలం, ఇండస్ట్రీస్ జి యం సీతారాం నాయక్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రేణుక, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్,టి ఎస్ ట్రాన్స్ కో అధికారులు,సి సెక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, కార్మిక శాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు ఏఎస్పీ నాగేశ్వరరావుకు ఆహ్వానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే :07 :** ఉండ్రుగొండ దేవాలయ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేట ఏ ఎస్పి నాగేశ్వరరావుకు ఆ దేవాలయ అధ్యక్షులు చకిలం కృష్ణారావు బుధవారం ఏఎస్పీ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. చివేముల మండలం ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పురస్కరించుకొని ఈ నెల 10న రథోత్సవం 12న పౌర్ణమి సందర్భంగా సుదర్శన యాగం నిర్వహిస్తున్నందున హాజరు కావాలన్నారు. ఈనెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం వద్ద నుండి పురవీధుల గుండా కోలాటాలు భజన లతో రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులఅధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్ బోనగిరి విజయకుమార్ కలకోట నరసయ్య అబ్బూరి వినోద్ కుమార్ గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

- మే 8... దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వర్ధంతి

రామ కిష్టయ్య సంగన భట్ల...



ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా..

బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు.ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు.భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు.1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు.ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు.అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాధ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు.ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు.1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు.దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు.1971లో సాక్షరతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

## భవాని మాత ఫౌండేషన్ ఏర్పాటు అభినందనీయం

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందచేత



ఎస్సై గోపికృష్ణను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**పెన్ పహాడ్ మే 07 :** నిరుపేదలకు, అనాధలకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేయూతను అందించడం కోసం భవాని మాత ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై కస్తాల గోపికృష్ణ,ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో గతంలో భవాని మాత కమిటీని నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ కమిటీని భవాని మాత ఫౌండేషన్ గా మార్పు చేసి ఫౌండేషన్ ను ఏర్పాటు చేయగా వారు ప్రారంభించి మాట్లాడారు.యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామని అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్మాత గాయం సురేందర్ రెడ్డి అధ్యక్షులు తాడూరి లింగయ్య ఉపాధ్యక్షులు చౌగాని అంజయ్య మరో 43 మంది సభ్యుల ఆధ్వర్యంలో పదవ తరగతి ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. గ్రామానికి చెందిన మహిళా కోలాట బృందం 40 మందికి చీరలను పంపిణీ చేశారు. కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలను అనాధలను గుర్తించి వారికి సహాయం చేయడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్సై గోపికృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏఎన్ఎం సరిత,ఏఎల్ఎమ్ నరేష్ లను ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి



**సూర్యాపేట టౌన్ మే: 07 :** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద సుమారు 500 మంది పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవే లక్ష్యంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వాసవి మాత జన్మదిన పురస్కరించుకొని దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ఆర్ సి తోనుకునూరి సంతోష్, జెడిసి బుద్ధ శ్రీనివాస్,డిస్టిక్ ఇన్చార్జి గో సేవ మిట్టపల్లి రమేష్, ఆర్ సి గుమ్మడవెల్లి శ్యాంసుందర్, యామ సంతోష్, శ్రీరంగం,రాము, గుడుగుంట్ల విద్యా సాగర్,వనితా క్లబ్ సెక్రటరీ పాలవరపు భవాని, వనమా అనురాధ, గుడుగుంట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

- అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నేరేడుచర్ల, మే 07:** తెల్లదొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల అకృత్యాలను ఎండగట్టి, బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని అల్లూరి సింహ గర్జన చేశారని అన్నారు. తన 27 సంవత్సరాల వయసులో భరతమాత స్వేచ్ఛ, స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం



చేశాడని పేర్కొన్నారు. నేడు ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి, కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య, ఎర్రమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై



**పెన్ పహాడ్ మే 07 :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియా ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఏర్పాటు చేసిన విద్యార్థుల క్రీడా వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ,ఎంఈఓ నకిరేకంటి రవితో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడలు శారీరక మానసిక వికాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయని,క్రీడ నైపుణ్యానికి ఉపయోగపడతాయని అన్నారు.వేసవి కాలంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని క్రీడలు, క్రీడాంశాలలో మంచి శిక్షణ తీసుకొని వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు.ఈ శిక్షణ శిబిరం ఈ నెల 23 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్,శిక్షణ ఉపాధ్యాయులు సుదర్శన్, షబానా,రాములు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి



వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**నేరేడుచర్ల,మే 07 :** నేరేడుచర్ల వాసవి , వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతిని స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు కుంకుమ పూజ,గోపూజ నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద చలివేంద్రం లో తవిడిశెట్టి రామ నరసయ్య అయిత ముత్తయ్యల జ్ఞాపకార్థం అయిత శంభులింగం ఉదయలక్ష్మి కృష్ణ సుమంతు ముక్క ప్రదీప్ జ్యోతిర్మాయిలు పులిహోర మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గారిణె అరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జిల్లా వాసవి మాత పారాయణం ఇన్ చార్జి కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్షణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు అయిత కృష్ణ సుమంత్, ప్రధాన కార్యదర్శి గారిణె వాసు, ట్రెజరర్ చెరుకు రాము వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, ట్రెజరర్ రేపాల ఊర్మిళ,కందిబండ నర్మద, దేవరశెట్టి జ్యోతి, తడకమల్ల స్వామి, మా శెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఊటుకూరి నటరాజ్, కట్టమూరి మధు, పాల్వాయి గోపాలకృష్ణ, అనంతల సత్యనారాయణ, కందిబండ హరి, పైడిమర్రి వాసు, చందా కిషన్, కృపాకర్, కూల్ డ్రింక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో తేడా రావొద్దు

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే: 07 :** కొనుగోలు కేంద్రాలలో కాంటా వేసేటప్పుడు తూకంలో తేడా రాకుండా జాగ్రత్తగా కాంటా వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు. బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చివ్వేంల మండలం వట్టి ఖమ్మం పహాడ్-1,వాల్యతండా, అక్కలదేవి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వడ్లలో తాలు, చెత్త చేదారం లేకుండా ధాన్యం శుభ్రపర్చిన తదుపరి కాంటా వేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు.రికార్డులు పరిశీలించి ఇప్పటి వరకు వట్టి ఖమ్మం పహాడ్ -1 నుంచి 16584 క్వింటాలు, వాల్యతండా నుండి 17505 క్వింటాలు, అక్కలదేవిగూడెం నుండి 5574 క్వింటాలు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకి తరలించటం జరిగిందనితెలిపారు.వాల్యతండా కొనుగోలు కేంద్రంలో కాంటా వేస్తున్న ధాన్యం పరిశీలించి రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సి సి వెంకన్న, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు శిరీష, మల్లీశ్వరి, శైలజ, ప్రియాంక, గుర్వమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి





**ముత్తారం.మే 07.:** ముత్తారం మండలంలోని మచ్చుపేట, ముత్తారం, పారుపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమశాతం పరిశీలించి ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యాన్ని సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్నాన్ని తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్ల వద్ద ఎమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీసారు. ఎలాంటి కోతలు విధించకుండా, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వడ్లను వెంటనే తరలింపు కొరకు లారీలను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హమాలీల కొరత ఉంటే ఇతర ప్రాంతాల నుండి హమాలీలను తీసుకువచ్చి పనులను వేగవంతం చేయాలని అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ మధుసూధన్ రెడ్డి, ఏడిఏ అంజలి, ఎంపీడీవో సురేష్, ఏపిఎం పద్మ, పాక్స్ చైర్మెన్ అల్లాడి యాదగిరిరావు, ఏఓ అనూపా, తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కేశవరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా





**శామీర్‌పేట, మే 07 :** స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం కేశవరంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించి బ్రహ్మోత్సవ కార్యక్రమానికి అన్ని వర్గాల వారు పార్టీల వారు విచ్చేసి ఆ భగవంతుని సన్నిధిలో కళ్యాణ మహోత్సవానికి హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకుంటారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో గుట్టపై వెలిసిన స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కల్యాణోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదాత నక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, గోనె హనుమంత రెడ్డి, జామ రవి, నాగరాజు, రవీందర్ రెడ్డి, పలుకులు నాయకులు, కార్యకర్తలు, పలువురు దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో పర్మిట్ రూమ్ అశుభ్రతపై మద్యం ప్రియుల ఆగ్రహం

- వైన్ షాప్ ప్రతినిధుల దురుసు ప్రవర్తనపై తీవ్ర విమర్శలు
- ఎక్సైజ్ శాఖ మౌనం..





**రామగిరి, మే 07:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కొన్ని వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూముల పరిస్థితి రోజు రోజుకీ అధ్వాన్నంగా మారుతున్నది. బుధవారం పర్మిట్ రూమ్‌ను సందర్శించిన పలువురు మద్యం వినియోగదారులు శుభ్రత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన వినియోగ దారులపై సదరు బ్రాందీ షాపు ప్రతినిధులు దురుసుగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది."రోజుకు రూ.1400 చెల్లించి ఈ పర్మిట్ రూమ్‌ను నిర్వహిస్తున్నా. శుభ్రత విషయంలో బాధ్యత మాది కాదు" అని పర్మిట్ రూమ్ నిర్వాహకులు అన్నాడు. పర్మిట్ రూమ్ నిర్వహణకు రోజుకు 1400 చొప్పున వసూలు చేస్తున్న బ్రాండ్ షాప్ నిర్వాహకులు విషయంలో మాత్రం అక్కడి వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. నియమాల ప్రకారం పర్మిట్ రూముల్లో మాంసాహార పదార్థాలు, విడి భోజనాలు విక్రయించరాదు. అయినా, రామగిరిలోని పర్మిట్ రూముల్లో ఈ నియమాలు తుల్లిపెట్టబడి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి. పరిశుభ్రత లేకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయి. పర్మిట్ రూమ్‌ల ద్వారా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న వైన్ షాపుల యజమానులపై ఎక్సైజ్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం లభిస్తున్నప్పటికీ, వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై స్పందించాల్సిన ఎక్సైజ్ ఎస్సైను బుధవారం సంప్రదించడానికి ప్రయత్నించినా, ఆయన అందుబాటులోకి రాలేదు.

# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

- మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీ.హెచ్.కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి
- తడి చెత్త పోడి చెత్త సేకరణ పై విస్తృత ప్రచారం కల్పించాలి
- పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధిమే 07 :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లెఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు

- భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి మే 07):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిధిగా పాల్గొని రైతులకు, గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. రైతుల నుండి పలు అర్జీలను స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి కృషి చేయాలనీ తెలిపారు అలాగే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేక మంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని, ప్రస్తుతం తమ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. సీఎం చొరవతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులు చెప్పినట్లు నడుచుకునే స్థాయికి వచ్చారని, గతంలో కంటే క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ. 2 వేల నుండి 5 వేలవరకు ఎక్కువ ధర సీడ్ యాజమాన్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిధి అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తాహసిల్దార్, రెవెన్యూ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

- అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి - ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు
- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి
- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం
- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి 10 వేల పారితోషకం
- సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు



**గోదావరిఖని ప్రతినిధి మే 07:** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి 10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**రామగిరి, మే 07:** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర అజయ్ యాదవ్ కృషి

- బోడుప్పల్ ప్రధాన రోడ్లకు మహర్దశ... ఎచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల...
- ప్రధాన రోడ్లను పరిశీలించిన ఎచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు, నాయకులు





**బోడుప్పల్, మే 07, :** మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా బోడుప్పల్ కు మహర్దశ పట్టింది. బోడుప్పల్ ప్రధాన రోడ్లను సుందరీకరణ చేయడానికి ఎచ్ఎండిఏ అధికారులు సంసిద్ధమైయ్యారు. ఎచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల చేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రధాన రహదారులను ఎచ్ఎండిఏ ఈఈ శ్రీనివాస్, ఎచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర డీఈఈ చిరంజీవి, ఏఈ విశ్వతేజ, మాజీ కార్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్, చీరాల నర్సింహ్మా, నాయకులు పులకండ్ల జంగారెడ్డి పాల్గొన్నారు. బోడుప్పల్ ప్రధాన రోడ్ల పనుల వివరాలు... 1. వరంగల్ జాతీయ రహదారి నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు గల ప్రధాన రహదారి వెడల్పు, బిటి రోడ్డు కొరకు 4కోట్ల 70లక్షలు... 2. మున్సిపల్ కార్యాలయం నుండి చెంగిచెర్ల చింతల చెరువు వరకు రహదారి వెడల్పు,బిటి రోడ్డు కొరకు 14కోట్ల 60లక్షలు... 3. అంబేద్కర్ విగ్రహం నుండి చిలుకానగర్ వరకు రహదారి వెడల్పు, బిటి రోడ్డు కొరకు 10కోట్ల 45లక్షలు..... 4. మల్లిఖార్జున స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ రహదారి వెడల్పు, బిటి రోడ్డు కొరకు 4కోట్ల 70లక్షలు... నిధులతో తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన రహదారులను సుందరీకరణ చేయడానికి ఎచ్ఎండిఏ అధికారులు త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.





# అధికారులు ఉత్సవ విగ్రహాలే(నా)?

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కమిటీల జులుం.
- సంతకానికి మాత్రమే అధికారులు.
- పొట్ట చీల్చితే అక్షరం ముక్క రాని వాడు కూడా అధికారులపై పెత్తనం.
- నిస్సహాయ స్థితిలో అధికారగణం.
- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార పార్టీ కార్యకర్తల హంగామా పై అందిస్తున్న స్పెషల్ స్టోరీ మీకోసం...

**( ది క్రైమ్ న్యూస్ ) మే 07 బ్యూరో:** మూడు కోతుల కథ మనందరికీ తెలిసిందే. చెడు చూడ కూడదు, చెడు అనకూడదు, చెడు వినకూడదు, ఇది ఆ మూడు కోతి బొమ్మల కథ. ఇక్కడ చెడు అనే రెండు అక్షరాలను తీసేస్తే... చూడకూడదు, అనకూడదు, వినకూడదు.... అని మిగిలిన ఈ మూడు మాటలకు ఇప్పుడు మీరు కోతికి బదులు ఒక ప్రభుత్వ అధికారిని ఊహించుకోండి. జస్ట్ సింపుల్ అంతే... ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికారుల పాత్ర ఏమిటి? అనే సందేహంమీలో ఎవరికైనా వచ్చి ఉంటే....ఈపాటికే చాలా క్లియర్ గా అరటిపండు ఒలిచి నోట్లో పెట్టినట్టుగా అర్థమయి ఉంటుందనడానికి ఇదే చక్కని ఉదాహరణ. ఇప్పుడు మనం పూర్తి వివరాల్లోకి వెళ్దాం. "మొదటి మాట చూడకూడదు". లబ్ధిదారులుగా ఒక గ్రామం నుండి ఎవరిని ఈ మేధావులు ఎంపిక చేశారో కనీసం ఆ లిస్టును కూడా చూడలేకపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరు అర్హులు? ఎవరు అనర్హులు? అనే విషయం మీద క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అధికారులను పక్కనపెట్టి.. ఏమాత్రం పరిజ్ఞానం లేని ఒక కమిటీ తీర్మానించిన లిస్టును అధికారులు కళ్ళు మూసుకుని ధ్రువీకరించాల్సిన గడ్డు పరిస్థితులు నేడు దాపురించాయి. ఇక రెండవ మాట "అనకూడదు". గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు గా ఎంపికైన ఈ మేధావి వర్గంతో సత్సంబంధాలు లేని మరో మాటలు వీళ్ళతో సఖ్యత లేని పేదలు ఎవరైనా వీళ్ల దగ్గరకు వెళ్లరు. ఒకవేళ వెళ్లినా వీళ్లు ఒప్పుకోరు. ఎట్టి పరిస్థితిలో కూడా వీళ్ళ పేర్లు లిస్టులో రాయరు. మరి ఇలాంటి వాళ్లకు దిక్కు అధికారులే కదా... అర్హత గల అభ్యర్థులు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా కూడా... ఇప్పుడు ఆ అధికారులు వాళ్ళ పేర్లను కమిటీ ముందు కనీసం ఫలానా వ్యక్తిని ఎంపిక చేయండి అని కూడా అనలేకపోతున్నారు. రెండవది అయిపోయిందా? ఇక ఇప్పుడు ముచ్చటగా మూడవది" "వినకూడదు" అధికారులు కొంచెం మానవతా దృక్పథం తోటి మనసు కొట్టుకొని ఏవైనా సలహాలు సూచనలాంటివి ప్రయత్నిస్తే..." సూడుర్రి సారు... మేం తెల్లం దాక పొద్దుందాక మస్తు ఆలోచన జేసినం.. ఎవ్వలకిత్తే మంచిగుంటది.. మనోళ్లెవ్వలు.. మందోలెవ్వలు అని మస్తుగ మర్రేశినం. ఆఖరుకు గివీళ్ళ పేర్లు రాసుటానికి... గదే సారు ఫైనల్ చేసుటానికి నిన్న ఎర్రటెండల మర్రిచెట్టు కింద కూసుండి నాలుగు బాటళ్లు( మంచినీళ్లు, మీరు ఇంకేదో అనుకున్నారు కదా నాకు తెలుసు ) ఖార బుక్కుకుంట ఖతం చేసినం ఎరికేనా? గంత కటపడ్డం సార్.. ఏమనుకుంటాండ్రు. మీరు ఈ లిస్టులున్న పేర్లను ఏమన్నాకొంచెం అటు ఇటు చేస్తే మాత్రం మంచిగుండది? డైరెక్ట్ నీ పేరు అన్నకు చెప్తాం... ఇగ నీ ఇట్టం. అర్థమైందా సార్? అంటూ పొట్ట చీల్చితే అక్షరం ముక్క కనబడని వాడు కూడా అధికారుల ముందు మాట్లాడుతుంటే వినిపించినా కూడా వినిపించినట్టు నటించాల్సి వస్తున్నదని కొందరు ప్రభుత్వ అధికారులు కక్కలేక మింగలేక, బయటకి చెప్పలేక లోలోపల అనుచుకోలేక ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఎన్నెన్నో డిగ్రీలు సాధించి... లక్షల మంది కాంపిటీషన్ ను తట్టుకుని.. ర్యాంకులు కొట్టి ఉద్యోగాలు సాధిస్తే ఇప్పుడు అనామకుల చేతిలో కీలు బొమ్మలై పోయామంటూ.. బ్రహ్మోత్సవాల్లో ఊరేగించే ఉత్సవ విగ్రహాల లాగే మిగిలిపోయామంటూ... కేవలం సంతకాలకు మాత్రమే పరిమితం అయ్యాం అంటూఆవేదన చెందుతున్నారు. ఎంతైనా ప్రజల తీర్పు కదా అందరం తప్పక శిరసావహించవలసిందే అని తమ నిస్సహాయతను వాళ్ళ మనసులో మాటను వెళ్ళగక్కారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు

- గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు శాలువాతో ఘన సత్కారం



**రామగిరి, మే 07:** మంథని మండలానికి ఇటీవల బదిలీపై తహసిల్దారుగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న లు పాల్గొన్నారు.

## భారీ వృక్షం నేల కూలి చికెన్ సెంటర్ ధ్వంసం



**రామగిరి, మే 07:** భారీ వృక్షం నేలకూలి చికెన్ సెంటర్ ధ్వంసమైన సంఘటన బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో చోటు చేసుకున్నట్లు బాధితులు ఎండి అంకుస్ తెలిపారు. భారీ వృక్షం చికెన్ సెంటర్ పైన పడటం వలన రేకులు, చికెన్ సెంటర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ప్రధాన రహదారి అడ్డుగా పడడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు





**ముత్తారం.07.):** ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్రావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, ఎల్లంకి సత్యనారాయణ, బీరవెల్లి మురళీధర్, మల్యాల వెంకట రాజం, కోటగిరి మారుతి, కోటగిరి అంజి ప్రసాద్, ఎల్లంకి రాజు, కోటగిరి సంతోష్ తదితరులున్నారు.

## త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

- త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు. వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**జమ్మికుంట మే 07, :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరి ప్రియతమ నాయకుడు బీసీ బిడ్డ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ అన్న రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది అని అన్నారు. పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి మంత్రి స్థాయి వరకు ఎదగడం, తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసినగొప్ప నాయకుడు బీసీ రిజర్వేషన్లకోసంకీలకపాత్ర పోషిస్తున్న పొన్నం ప్రభాకర్అన్న ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది రానున్న రోజుల్లో మరెన్నో కీలకమైన పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# స్పోర్ట్స్

# ప్లే ఆఫ్స్‌కు ముంబయి కష్టమేనా?

ఐపీఎల్‌లో వరుస విజయాలతో జోరుమీదున్న ముంబయి ఇండియన్స్‌కు బ్రేక్ పడింది. మంగళవారం వాంఖడే వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఓడిపోయింది. ఉత్కంఠ బరిత మ్యాచ్‌లో గుజరాత్ డక్ వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లగా, ముంబయి నాలుగో స్థానానికి పడిపోయి ప్లే ఆఫ్స అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ సీజన్?ను పేలవంగా ఆరంభించిన ఉన్నట్లుండి ఫామ్‌ను అందుకుని, వరుసగా ఆరు విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది. అదే ఊపులో గుజరాత్‌పైనా నెగ్గి, ప్లే ఆఫ్స అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భావించింది. కానీ సొంతగడ్డపై ముంబయికి షాక్ తగిలింది. దీంతో ముంబయి ఖాతాలో 12 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో 14 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సమీకణాలు మారిపోయాయి. అధికారికంగా ఏ జట్టు కూడా క్వాలిఫై అవ్వలేదు. ముంబయి ఇండియన్స ఐపీఎల్-18లో మరో రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 11న పంజాబ్ కింగ్స్, మే 15న దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఇందులో దిల్లీతో మ్యాచ్ సొంత వేదిక వాంఖడేలో ఆడడనుండడం కలిసొచ్చే అంశం. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే ముంబయి ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఈజీగా ప్లే ఆఫ్స్‌కు వెళ్లిపోవచ్చు.పంజాబ్, దిల్లీ కుడా ప్లే ఆఫ్స రేసులో ఉన్నందున మ్యాచ్‌లు



అంత ఈజీగా ఉండకపోవచ్చు. వాళ్లు కూడా విజయం కోసం బలమైన జట్టుతోనే దిగుతారు. అయితే ఈ రెండింట్లో ఒక మ్యాచ్‌లో ఓడినా ముంబయికి ప్లే ఆఫ్స అవకాశాలు ఉంటాయి. అదే రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడితే కాస్త కష్టమవుతుంది. కానీ, అసాధ్యమేమీ కాదు. మెరుగైన రన్‌రైట్ ఉన్న కారణంగా ముంబయి 14 పాయింట్లతోనూ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. కానీ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు, ఓ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స బెర్త్ ఖరారు చేసుకోలేదు. గుజరాత్ (16 పాయింట్లు) మెరుగైన రన్?ంట్ వల్ల టాప్‌లో ఉండగా, ఆర్సీబీ (16), పంజాబ్ (15) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నింటికి ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండడం కలిసొచ్చే అంశం.

## ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?

కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే.భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి, విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.



## చరిత్ర సృష్టించిన గుజరాత్ టైటాన్స్

### ముంబై ఇండియన్స్‌పై గుజరాత్ మరోసారి ఆధిపత్యం

ముంబై ఇండియన్స విజయాల పరంపరకు గుజరాత్ టైటాన్స ఎట్టకేలకు బ్రేక్ వేసింది. వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచిన తర్వాత, ముంబై ఇండియన్స వాంఖడేలో గుజరాత్ టైటాన్స్‌ను సవాలు చేసింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కొంది. మంగళవారం జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ముంబై ఇండియన్స ఇన్నింగ్స్‌ను 20 ఓవర్లలో కేవలం 155 పరుగులకే పరిమితం చేశాడు. వర్ష ప్రభావితంతో చివరి వరకు హెచ్చు తగ్గులు ఉన్నాయి. అయితే, చివరికి వర్షం కారణంగా ఓవర్లు కుదించారు. గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరం. చివరకు ఈ టార్గెట్ ఛేదించి గుజరాత్ విజయం సాధించింది.వాంఖడేలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ టైటాన్స (%వీ× జం +ు%) కు మంచి ఆరంభం అవసరం. కానీ, ట్రెంట్ బౌల్ట్ తన మొదటి ఓవర్ రెండో బంతికే 5 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. మొదటి వికెట్ 6 పరుగుల వద్ద పడిపోయిన తర్వాత, కెప్టెన్ గిల్, బట్లర్ ప్రారంభంలో తెలివిగా బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే, గిల్-బట్లర్ జంట రెండో వికెట్‌కు 63 బంతుల్లో 72 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ బట్లర్ 27 బంతుల్లో 37 పరుగులు చేసిన తర్వాత అశ్విని కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కానీ, కెప్టెన్ గిల్ ఒక చివరన నిలిచాడు. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కెప్టెన్ గిల్ 43 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు చేశాడు. చివరికి జెరాల్డ్ కోట్జీ 6 బంతుల్లో 12 పరుగులు చేసి ఉత్కంఠభరితమైన విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స కెప్టెన్ హార్దిక్ పాండ్యా చేసిన తప్పుకు మొత్తం జట్టు పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. నిజానికి, వర్షం కారణంగా దెబ్బతిన్న ఈ మ్యాచ్‌లో గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్‌లో 15 పరుగులు అవసరం. కానీ, కెప్టెన్ హార్దిక్ స్లో ఓవర్ రేట్ కారణంగా, జట్టు చివరికి 30 గజాల సర్కిల్‌లో అదనపు ఫీల్డర్‌ను ఉంచాల్సి వచ్చింది. దాని కారణంగా జట్టు మ్యాచ్‌లో ఓడిపోయింది. అదే సమయంలో, హార్దిక్ చివరి బంతికి రనౌట్ అయ్యే గొప్ప అవకాశం కూడా వచ్చింది. కానీ, అతను బంతిని స్టంప్స్‌పై కొట్టడంలో విఫలమయ్యాడు. హార్దిక్ బంతిని స్టంప్స్‌పై కొట్టి ఉంటే, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లి ఉండేది. ఆ తర్వాత ఫలితం ముంబైకి అనుకూలంగా ఉండేది ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు వచ్చిన ముంబై ఇండియన్స (%వీ× జం +ు%), తమ ఓపెనర్ల నుంచి అద్భుతమైన ఆరంభాన్ని ఆశించింది. కానీ, మొదటి ఓవర్ రెండవ బంతికే, మహ్మద్ సిరాజ్ 2 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ర్యాన్ రికెల్టన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఆ తర్వాత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 8 బంతుల్లో 7 పరుగులు చేసి ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత, ముంబైకి సూర్యకుమార్ యాదవ్, విల్ జాక్స కలిసి సాధించిన భారీ భాగస్వామ్యం చాలా అవసరం. వీరిద్దరూ మూడో వికెట్‌కు 43 బంతుల్లో 71 పరుగులు జోడించారు.ఒక దశలో, ఇద్దరు బ్యాట్స్‌మెన్ ముంబై (%వీ× జం +ు%)ని మ్యాచ్‌లో తిరిగి తీసుకువచ్చారు. కానీ, సూర్యకుమార్ యాదవ్ (35) అవుట్ అయిన తర్వాత, విల్ జాక్స (53) కూడా ఆ తర్వాతి ఓవర్‌లోనే ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోవడంతో ముంబై మిడిల్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది. 3 వికెట్లకు 97 పరుగులు చేసిన ముంబై ఒక దశలో 7 వికెట్లకు 123 పరుగులు చేసింది. కానీ, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ ఎనిమిదో వికెట్‌కు 20 బంతుల్లో విలువైన 27 పరుగులు జోడించి ముంబైను 20 ఓవర్లలో 150 మార్కును దాటడంలో సహాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో బాష్ 22 బంతుల్లో 27 పరుగులు జోడించాడు.



## నేను రోహిత్‌ను గౌరవిస్తాను..

### మా మధ్య విభేదాలు లేవు

### టీఆర్పీ పెంచుకోవడానికి పుకార్లు

### గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్ "టీమ్ ఇండియా - ఆల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్" అనే సెషన్‌ను ఎంతో ఆసక్తిగా సాగింది. ఇందులో మాజీ క్రికెటర్, ప్రస్తుత టీం ఇండియా మెయిన్ కోచ్ గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. ఈ సెషన్ గంభీర్ కోచ్‌గా ప్రయాణం, భవిష్యత్తు పట్ల అంచనాలు, టీంను నడిపించడంలో సవాల్‌లు అన్నింటిపై మాట్లాడారు. అద్భుతమైన ప్రారంభంతో కోచింగ్ పదవి చేపట్టిన గంభీర్ శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన పరాజయాలు గంభీర్‌పై విమర్శలకు కారణయ్యాయి. తర్వాత దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం దిశగా భారత్‌ను నడిపించారు. కామెంటరీ బాక్స్‌లో కూర్చుని తనను ప్రశ్నించేవారు భారత క్రికెట్‌ను వారి కుటుంబ ఆస్తిగా భావిస్తారని అన్నారు. గాజు ఇంట్లో ఉంటూ ఇతరుల ఇళ్లపై రాళ్ళు విసిరే ముందు 10 సార్లు ఆలోచించాలని సూచించారు. మేఘా ప్రసాద్‌తో జరిగిన సంభాషణలో గంభీర్ గత ప్రయాణం గురించి, ఆటగాడి నుంచి కోచ్‌గా మారడంలో సవాళ్లు, ఒత్తిళ్ల నిర్వహణలో సమతుల్యత, నాయకత్వంపై ఫిలాసఫీ వివరించారు. 'కొంతమంది' వ్యాఖ్యాతలు, నిపుణులు తనను, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా తన పదవీకాలాన్ని విమర్శించడానికి ఏ అవకాశాన్ని ఎలా వదులుకోలేదో వివరించడంతోనే గంభీర్ ప్రసంగం ప్రారంభించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో విభేదాలు ఉన్నాయనే పుకార్లకు చెక్ పెట్టారు. సెషన్ అంతటా గౌతమ్ గంభీర్ అనేక ప్రశ్నలు సంధించారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను తాను మిస్ అవ్వనని చెప్పారు. రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు ఉన్నాయని పుకార్లు వస్తున్నాయని అడిగితే... "ముందుగా ఇలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు ఎవరు అని నేను అడగాలనుకుంటున్నాను? సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లను నడుపుతున్న వ్యక్తులు తమ టీఆర్పీని పెంచుకోవడానికి ఇది చెబుతున్నారు." 2 నెలల క్రితం టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుందని గంభీర్ అన్నారు. "మనం ఛాంపియన్స్ ట్రోఫీని గెలవకపోతే, మీడియాలో నన్ను ఎలాంటి ప్రశ్నలు అడిగేవారో నాకు తెలియదు" అని అన్నారు. భారత జట్టు కోచ్, కెప్టెన్ కలిసి 2 నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నారని, అయినప్పటికీ అలాంటి ప్రశ్నలు అడగడం సరైనది కాదని గంభీర్ అన్నారు."రోహిత్ శర్మ భారత క్రికెట్‌కు చేసిన దాని సేవ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. రోహిత్ జట్టులోకి వచ్చినప్పుడు కూడా గౌరవంగా చూశాను. భవిష్యత్తులో కూడా నా ఆలోచన అలాగే ఉంటుంది. టీఆర్పీ పెంచడానికి అలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు తమ పరిశోధనను సరిగ్గా చేయాలి" అని అన్నారు. 2025 ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. ఆ తర్వాత టీం ఇండియా ఇంగ్లాండ్‌లో పర్యటించాల్సి ఉంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతుంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత జట్టు ఎలా ఉంటుందనే ప్రశ్నలు వస్తున్నాయి. టెస్ట్ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంపై అనుమానాలు ఉన్నాయి. దీనికి సమాధానంగా గౌతీ మాట్లాడుతూ... జట్టు ఎంపిక సెలక్షన్ కమిటీ ద్వారా జరుగుతుంది. కాబట్టి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని జట్టులో చేర్చుకోవడం తన చేతుల్లో లేదని అన్నారు. కోచ్‌గా తన పని జట్టు నుంచి ఉత్తమ ప్లేయింగ్-11ని సిద్ధం చేయడమేనని గంభీర్ తెలిపారు."కోచ్ మాత్రమే జట్టును సిద్ధం చేస్తాడనే ఈ నమ్మకాన్ని తొలగించండి. నా కంటే ముందు ఉన్న కోచ్‌లు జట్టును ఎంపిక చేసేవారు కాదు, నేను కూడా అలా చేయను. సెలెక్టర్లు నా కంటే బాగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు."గౌతమ్ గంభీర్ రాబోయే 2 సంవత్సరాలు టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా కొనసాగనున్నారు. అటువంటి పరిస్థితిలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు బ్లూప్రింట్‌లో తాను తయారు చేసిన జట్టులో స్థానం ఇచ్చారా లేదా అని కూడా గంభీర్‌ను అడిగింది ఏబీపీ. "ఇద్దరూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలిగితే, విరాట్, రోహిత్ కచ్చితంగా టీమ్ ఇండియాలో భాగంగా ఉంటారు. మీరు మీ కెరీర్‌ను ఎప్పుడు ప్రారంభించి ముగించాలి అనేది మీ వ్యక్తిగత నిర్ణయం. మీ కెరీర్ ఎప్పుడు ముగియాలో ఏ బీసీసీఐ, కోచ్ లేదా సెలెక్టర్ మీకు చెప్పలేరు. ఎవరూ మిమ్మల్ని బ్యాన్ చేయలేరు. మీరు ఫిట్‌గా ఉంటే, 40, 45 సంవత్సరాల వయస్సు వరకు ఆట కొనసాగించవచ్చు."తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై గంభీ ఘాటుగా స్పందించారు. ఇలాంటివి తాను ఎప్పుడో ఊహించానని అన్నారు. కానీ 'భారతదేశాన్ని గర్వపడేలా' చేయాలనే తన ఉద్దేశ్యం నుంచి ఎప్పుడూ మరలలేదన్నారు. అది తన కెరీర్ చివరి రోజు వరకు ఉంటుందని గౌతమ్ అన్నారు.

## కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరు

### కోహ్లీపై వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరని, అందుకే అతన్ని గోట్(గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)గా, దిగ్గజ ప్లేయర్‌గా పిలుస్తారని చెప్పాడు. క్రిక్‌బజ్ షోలో సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'జనాలు విరాట్ కోహ్లీ గోట్ లేదా లెజెండ్ అని ఎందుకు పిలుస్తారు? అంటే.. అతను ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపిస్తాడు. తన జట్టు ఓడిపోకుండా చూసుకుంటాడు. అతను క్రీజులో ఉన్నాడంటే జట్టు విజయం ఖాయమని అనుకునేలా భరోసా ఇస్తాడు. విరాట్ కోహ్లీ కంటే భారీ సిక్సర్లు, మెరుగైన షాట్స్ కొట్టి ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ కోహ్లీలా ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించే ఆటగాళ్లు లేరు. అతను ఒక్కసారే కాదు.. ప్రతీసారి మ్యాచ్‌లను గెలిపిస్తాడు.'అని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటి వరకు జరిగిన 11 మ్యాచ్‌ల్లో 143.46 స్ట్రైక్‌రేట్, 63.13 సగటుతో 505 పరుగులు చేశాడు.



ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉండగా.. అత్యధిక స్కోర్ 73 నాటౌట్. ఈ టోర్నీలో కోహ్లీ ఇప్పటి వరకు 18 సిక్సర్లతో పాటు 44 బౌండరీలు కొట్టాడు.విరాట్ కోహ్లీతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా సత్తా చాటడంతో ఆర్‌సీబీ మెరుగైన ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరో విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కానుంది. ఆర్‌సీబీ తమ తదుపరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో శుక్రవారం ఆడనుంది.



# నమ్మండి ... ఈ అలవాట్లతో మీరు యవ్వనంగా ఉంటారు!

ఆరోగ్యంగాను, యవ్వనంగానూ ఉండాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండాలనుకుంటారు. అటువంటివారు ఒక ఎనిమిది అలవాట్లను చేసుకుంటే యవ్వనంగా ఉంటారు. వృద్ధాప్యం రాకుండా ఎక్కువ కాలం జీవిస్తారు. మరి ఆ అలవాట్లు ఏమిటో తెలుసుకుందాం. మన హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వల్ల మన వయసు కూడా కాస్త తగ్గినట్టుగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహారం విషయంలో జాగ్రత్త అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఈ నేపథ్యంలోనే ఎక్కువ కాలం యవ్వనంగా ఉండడం కోసం అవసరమైన అలవాట్లను వెల్లడించింది. వృద్ధాప్యాన్ని తగ్గించే రోజువారి అలవాట్లలో ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పండ్లు, కూరగాయలు, మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ట్రాన్స్ ఫ్యాట్స్, వేయించిన ఆహారాలు, చక్కెర ఆహారాలను తగ్గించాలి. యవ్వనంగా ఉండాలంటే వీటికి దూరంగా ఉండండి యవ్వనంగా ఉండాలనుకునే వారు వ్యాయామం రెగ్యులర్ గా చేయాలి. డయాబెటిస్, రక్తపోటు, కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ప్రతిరోజు వ్యాయామం చేయడం సూచించబడింది. ఇక యవ్వనంగా ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు ధూమపానాన్ని మానుకోవాలి. ధూమపానం మద్యపానం ఆరోగ్యం పైన ప్రభావం చూపి త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయి. కనుక వీటికి దూరంగా ఉండాలి. నిద్ర, బరువు, కొలెస్ట్రాల్ కంట్రోల్ తో యవ్వనం యవ్వనంగా ఉండాలని భావించేవారు ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర పోవాలి. ఒకవేళ సరైన నిద్రపోకుంటే అది ఊబకాయానికి దారి తీస్తుంది. కనుక జాగ్రత్త వహించాలి. ఇక యవ్వనంగా కనిపించాలి అనుకునేవారు బరువును నియంత్రించాలి. ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేస్తే వయసు తగ్గినట్టు కనిపిస్తుంది. యవ్వనంగా కనిపించాలని భావించేవారు కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవాలి. పాదాలలో ఈ లక్షణాలు కనిపిస్తే డేంజర్ బెల్స్ మోగినట్టే.. జాగ్రత్త! గ్యాస్ట్రిక్ సమస్యలు రాకుండా చూసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే గుండెపోటు స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. బ్లడ్ షుగర్ ని ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటే ఆరోగ్యంతో పాటు యవ్వనంగా కూడా ఉంటారు. ఇక రక్తపోటును అదుపులో ఉంచుకుంటే వృద్ధాప్య ప్రక్రియను స్లో చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి యవ్వనంగా ఉండాలని భావించేవారు పైన సూచించిన అలవాట్లను తప్పనిసరిగా చేసుకోండి.

# ఉదయాన్నే గుప్పెడు ఈ సీడ్స్ తింటే చాలు..



## కొలెస్ట్రాల్ వెన్నలా కరిగిపోవాల్సిందే!

ప్రకృతి మనకు అందించిన అద్భుతమైన ఆహారాలలో పొద్దుతిరుగుడు విత్తాలు ఒకటి. ఇవి చూడ్డానికి చిన్నగా కనిపించినా.. ఈ గింజల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. చాలా మంది పొద్దుతిరుగుడు విత్తనాలను స్నాక్స్‌గా తింటారు. కానీ వీటిని ఉదయాన్నే తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. శరీరం రోజంతా ఆరోగ్యంగా , శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. పొద్దుతిరుగుడు విత్తనాల్లో పోషకాలు ముఖ్యంగా పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, సెలీనియం, లినోలెయిక్ ఆమ్లం (ఒమేగా-6 కొవ్వు ఆమ్లం), ప్రొటీన్లు, ఫైబర్ , అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శక్తిని పెంచుతాయి: ఉదయం పూట పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల మీకు తక్షణ శక్తి లభిస్తుంది. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడతాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు వీటిని తీసుకోవడం వల్ల మీరు రోజంతా ఉత్సాహంగా ఉంటారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఈ విత్తనాల్లో లినోలెయిక్ ఆమ్లం (ఒమేగా-6 కొవ్వు ఆమ్లం) ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, వీటిలో ఉండే మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ, సెలీనియం వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కణాలను నష్టం నుండి రక్షిస్తాయి. తద్వారా రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. వ్యాధుల నుండి శరీరాన్ని కాపాడతాయి. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: దీనిలోని విటమిన్ ఇ చర్మానికి, జుట్టుకు చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి, మృదువుగా చేయడానికి , యవ్వనంగా కనిపించేలా చేయడానికి సహాయపడుతుంది. అలాగే, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం తినడం వల్ల మీ చర్మం, జుట్టు ఆరోగ్యంగా, అందంగా ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఉదయం పూట వీటిని తినడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ రోజంతా సక్రమంగా పనిచేస్తుంది. మీరు తేలికగా మరియు ఆరోగ్యంగా ఉంటారు. పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఫైబర్ , ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది . ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. తద్వారా మీరు తక్కువగా ఆహారం తీసుకుంటారు . బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని చేర్చుకోవడం వల్ల మీరు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించవచ్చు. ఎముకలను బలంగా చేస్తాయి: దీనిలోని మెగ్నీషియం , ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి , ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా ఉండటానికి పొద్దుతిరుగుడు విత్తనాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి అవసరం. సెరోటోనిన్ ఒక న్యూరోట్రాన్స్మిటర్, ఇది మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఉదయం పూట పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల మీరు రోజంతా ప్రశాంతంగా మరియు సంతోషంగా ఉంటారు. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం ఎలా తినాలి? పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం తినడానికి చాలా మంచిది. నేరుగా గుప్పెడు పొద్దుతిరుగుడు విత్తనాలను తినవచ్చు. వీటిని వేయించి లేదా పచ్చిగా కూడా తినవచ్చు. వేయించిన విత్తనాలు రుచిగా ఉంటాయి, కానీ పచ్చి విత్తనాల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మీ ఉదయపు ఓట్‌మీల్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది ఓట్‌మీల్‌కు రుచిని, పోషకాలను జోడిస్తుంది . అంతే కాకుండా యోగర్ట్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది యోగర్ట్‌కు కరకరలాడే ఆకృతిని , పోషకాలను జోడిస్తుంది. ఉదయపు స్మూతీస్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది స్మూతీస్‌కు పోషకాలను , చిక్కదనాన్ని జోడిస్తుంది. అంతే కాకుండా ఉదయం సలాడ్స్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది సలాడ్స్‌కు రుచిని మరియు పోషకాలను జోడిస్తుంది.

# రక్తపోటును సహజంగా తగ్గించి నైట్రిక్ ఆక్సైడ్ పెంచే సూపర్ ఫుడ్స్ ఇవే!



రక్తపోటు పెరగడం అనేది నేడు చాలా మందిని వేధిస్తున్న ఒక సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రమాదకర పరిస్థితులకు దారితీయవచ్చు. అయితే, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తపోటును సహజంగా తగ్గించుకోవచ్చు , నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, తద్వారా రక్తపోటు తగ్గుతుంది. రక్తపోటును తగ్గించడానికి, నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడే కొన్ని అద్భుతమైన ఆహారాలను తెలుసుకుందాం.. నైట్రిక్ ఆక్సైడ్ - రక్తపోటు మధ్య సంబంధం: నైట్రిక్ ఆక్సైడ్ మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే ఒక ముఖ్యమైన అణువు. ఇది రక్తనాళాల లోపలి పొరలో ఉత్పత్తి అవుతుంది. రక్తనాళాలను విశ్రాంతింపజేయడంలో సహాయపడుతుంది. రక్తనాళాలు వెడల్పుగా ఉన్నప్పుడు, రక్తం మరింత స్వేచ్ఛగా ప్రవహిస్తుంది, తద్వారా రక్తపోటు తగ్గుతుంది. తక్కువ నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు రక్తనాళాల సంకోచానికి దారితీస్తాయి, ఇది రక్తపోటును పెంచుతుంది. రక్తపోటును తగ్గించి నైట్రిక్ ఆక్సైడ్ పెంచే ఆహారాలు: ఆకుకూరలు: పాలకూర, బచ్చలికూర, మెంతి కూర, తోటకూర వంటి ఆకుకూరలు నైట్రేట్‌లకు గొప్ప మూలం. ఈ నైట్రేట్‌లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చబడతాయి. ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు ఒక కప్పు ఆకుకూరలు తినడం ద్వారా రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. బీట్‌రూట్: బీట్‌రూట్ కూడా నైట్రేట్‌లకు అద్భుతమైన మూలం. బీట్‌రూట్ జ్యూస్ తాగడం లేదా బీట్‌రూట్‌ను ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచవచ్చు. అధ్యయనాలు బీట్‌రూట్ జ్యూస్ రక్తపోటును త్వరగా తగ్గించగలదని నిరూపించాయి. బీట్‌రూట్‌లో ఫోలేట్, పొటాషియం, ఫైబర్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వెల్లుల్లి ఉల్లిపాయలు: వెల్లుల్, ఉల్లిపాయలు అల్లిసిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉంటాయి, ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి రక్తనాళాలను వెడల్పు చేయడమే కాకుండా రక్తం గడ్డకట్టకుండా కూడా సహాయపడుతుంది. ప్రతిరోజు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయలు కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్‌ను కలిగి ఉంటాయి. దానిమ్మ: దానిమ్మ పండ్లు యాంటీఆక్సిడెంట్లకు, పాలీఫెనాల్స్‌కు గొప్ప మూలం. దానిమ్మ రసం నైట్రిక్ ఆక్సైడ్ బయోయాక్టివిటీని పెంచుతుంది. రక్తపోటును తగ్గిస్తుంది. దానిమ్మలో ఉండే ప్యూనికాలగిన్స్ రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజుకు ఒక గ్లాసు దానిమ్మ రసం తాగడం రక్తపోటును నియంత్రించడానికి ఒక రుచికరమైన మార్గం. బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు , బ్లాక్‌బెర్రీలు వంటి బెర్రీలు ఫ్లేవనాయిడ్స్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఈ ఫ్లేవనాయిడ్స్ నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలను పెంచడంలో, రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. బెర్రీలు యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. రోజూ ఒక కప్పు బెర్రీలు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. పుచ్చకాయ: పుచ్చకాయలో ఎల్-సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో ఎల్-ఆర్జినైన్‌గా మార్చబడుతుంది, ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి అవసరం. పుచ్చకాయ తినడం వల్ల నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెరుగుతాయి. రక్తపోటు తగ్గుతుంది. పుచ్చకాయ వేసవిలో లభించే ఒక రిఫ్రెష్, ఆరోగ్యకరమైన పండు. నట్స్ , విత్తనాలు: వాల్నట్స్, బాదం, గుమ్మడికాయ విత్తనాలు, చియా విత్తనాలు వంటి నట్స్, విత్తనాలు ఎల్-ఆర్జినైన్‌కు మంచి మూలం. ఎల్-ఆర్జినైన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి అవసరమైన అమైనో ఆమ్లం. నట్స్, విత్తనాలలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ , ఇతర పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. రోజుకు ఒక గుప్పెడు నట్స్ లేదా విత్తనాలు తినడం ఆరోగ్యకరమైన అలవాటు. సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మ, ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లు విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం. విటమిన్ సి నైట్రిక్ ఆక్సైడ్ బయోయాక్టివిటీని మెరుగుపరుస్తుంది. రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. సిట్రస్ పండ్లు రక్తపోటును తగ్గించడంలో , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

# మార్కెట్

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. టారిఫ్ నుంచి పలు దేశాలకు ఊరట కల్పిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంకేతాలతో స్టాక్ మార్కెట్లు ఉదయం లాభాల్లో ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 78వేల పాయింట్లు దాటింది. ఈ క్రమంలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. దాంతో ఆరంభంలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. చివరలో స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 78,296.28 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 78,741.69 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 77,745.63 పాయింట్లను తాకింది. చివరకు 32.8 పెరిగి 78,017.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి.. 23,668.65 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,019 షేర్లు పెరగ్గా.. 2,868 షేర్లు పతనమయ్యాయి. ఐటీ మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, ఆయిల్, గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, టెలికాం షేర్లు ఒకటి నుంచి 1.5శాతం పతనమయ్యాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం పతనమయ్యాయి.



# ఆపిల్ నుంచి అదరిపోయేలా మడతపెట్టే ఫోన్..!

ఆపిల్ కంపెనీ చాలాకాలంగా 4-మోడల్ ఐఫోన్ సిరీస్‌ను కొనసాగిస్తున్నది. ఈ ఏడాది నుంచి మార్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆపిల్ ఈ ఏడాది ఐఫోన్ 17 ఎయిర్‌ను విడుదల చేయాలని యోచిస్తున్నది. ఇది ప్లస్ వేరియంట్‌ని భర్తీ చేయనున్నది. ఈ ట్రెండ్‌ను కొనసాగిస్తూ.. కంపెనీ 2026 కంపెనీ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని విడుదల చేసే అవకాశం ఉన్నది. కొత్త బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఆపిల్ ఈ డివైజ్ కోసం క్లామ్‌షెల్ (ఫ్లిప్) డిజైన్ కాకుండా శామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ తరహాలో బుక్ స్టయిల్ డిజైన్‌ను తీసుకురానున్నది. నివేదిక ప్రకారం.. ఐఫోన్ ఫోల్డబుల్ శామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్‌ని పోలి ఉండనున్నట్లు తెలుస్తున్నది. డిజైన్ ఐఫోన్ 17 ఎయిర్ నుంచి ప్రేరణగా తీసుకోనున్నది. ఆపిల్ త్వరలో తీసుకురానున్న ఐఫోన్ 17 ఎయిర్ ఆల్ట్రా సిమ్‌గా తెలుస్తున్నది. కేవలం 5.5 ఎంఎం మందం మాత్రమే ఉండనున్నట్లు తెలుస్తున్నది. దాంతో కెమెరా, స్పీకర్ క్వాలిటీలో రాజీ పడక తప్పదని నివేదిక పేర్కొంది. కానీ, బ్యాటరీ లైఫ్



ఐఫోన్ 16ఈ తరహాలోనే ఉంటుంది. ఇక ఐఫోన్ 17 ఎయిర్ వినూత్న డిజైన్‌ను ఆపిల్ భవిష్యత్ ఫోల్డబుల్ ఐఫోన్‌కు పునాదిగా భావిస్తున్నది. లీకుల ప్రకారం.. ఐఫోన్ ఫోల్డబుల్ పూర్తిగా తెరిచిన సమయంలో 7.8 ఇంచెస్ మెయిన్ డిస్‌ప్లే, 5.5 ఇంచెస్ ఎక్స్‌టర్నల్ స్క్రీన్‌తో వస్తుంది. స్ట్రాంగ్, డ్యూరబుల్‌తో ఫోన్‌ని తీసుకువచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందు కోసం లిక్విడ్ మెటల్‌ని ఉపయోగించనున్నట్లు సమాచారం. ఫోల్డబుల్ ఫోన్ ఓపెన్ చేసిన సమయంలో 4.5 ఎంఎం.. మతపెట్టిన సమయంలో 9 ఎంఎం నుంచి 9.5 ఎంఎం మందం ఉండనున్నది. ఇదే నిజమైతే ఇప్పటి వరకు ఉన్న ఫోల్డబుల్ ఫోన్‌లలో ఇదే స్లిమ్ ఫోన్‌గా మారనున్నది. ఇక ఆపిల్ ఫేస్ టచ్ ఐడీకి బదులుగా టచ్ ఐడీ సెన్సార్‌ను తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. ఫోన్ క్వాలిటీని మెరుగుపరిచేందుకు టైటానియం ఛాసిస్‌ను ఉపయోగించవచ్చని తెలుస్తున్నది. దాంతో మొబైల్ తక్కువ బరువుతో ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ అందించనుంది. ఇప్పటి వరకు మొబైల్ స్పెసిఫికేషన్స్‌ను ఆపిల్ వెల్లడించలేదు. కేవలం ఇవన్నీ లీకులు మాత్రమే. ఇక ఈ మొబైల్ ధర అమెరికాలో 2,300 డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.1.91లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తున్నది.

## మార్కెట్లకు ఎఫ్‌ఐఐల కిక్కు

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుస లాభాలు కొనసాగుతున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,078.87 పాయింట్లు లేదా 1.40 శాతం ఎగిసి 77,984.38 వద్ద స్థిరపడింది. ఇది 6 వారాల గరిష్ఠం కావడం విశేషం. ఒకానొక దశలో 1,200 పాయింట్లకుపైగా పెరిగి 78,107.23 పాయింట్లదాకా ఎగబాకింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 307.95 పాయింట్లు పుంజుకొని 23,658.35 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 23,708.75 స్థాయిని తాకింది. దీంతో వరుసగా ఆరోరోజూ మార్కెట్లు లాభాల్లోనే ముగిసినైట్టెంది. అమెరికా, ఐరోపా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కలిసొచ్చింది. ముఖ్యంగా ఏప్రిల్ 2 నుంచి భారత్, చైనాసహా అనేక దేశాలపై ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పునరాలోచనలోపడటం ఇన్వెస్టర్లను మెప్పించిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పైగా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను రాబోయే ద్రవ్యసమీక్షల్లో తగ్గిస్తుందన్న అంచనాలూ గట్టిగానే ఉన్నాయి. ఇవి ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకు దోహదం చేస్తాయని అభిప్రాయపడుతున్నారు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ క్రమేణా పెరుగుతుండటం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ మార్కెట్లలో మళ్లీ పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తుండటం కూడా సూచీలను పరుగులు పెట్టిస్తున్నది. గత 6 రోజుల్లో ఎఫ్ఐఐల నికర పెట్టుబడులు రూ.8,874.88 కోట్లుగా ఉన్నాయి. నిజానికి గత 5 నెలల్లో రూ.2.5 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. మరోవైపు బ్యాంకింగ్, యుటిలిటీస్, పవర్, ఇండస్ట్రియల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ రంగాల షేర్లు 2.53 శాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.32 శాతం, స్మాల్‌క్యాప్ 1.17 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ షేర్ విలువ అత్యధికంగా 4.61 శాతం పెరిగింది. ఆసియా మార్కెట్లలో చైనా, హాంకాంగ్ లాభాల్లో ముగియగా, దక్షిణ కొరియా, జపాన్ సూచీలు నష్టపోయాయి. 27.10 లక్షల కోట్లు జూమ్.. స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కదలాడుతుండటంతో మదుపరుల సంపద కూడా అంతకంతకూ పెరుగుతూపోతున్నది. గత 6 రోజుల్లో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.27.10 లక్షల కోట్లు ఎగబాకింది. ఈ 6 రోజుల్లో సెన్సెక్స్ 4,155.47 పాయింట్లు లేదా 5.62 శాతం, నిఫ్టీ 1,261.15 పాయింట్లు లేదా 5.63 శాతం ఎగిశాయి. ముఖ్యంగా నాలుగేండ్ల తర్వాత గత వారం మార్కెట్లు అత్యుత్తమ లాభాలను అందుకున్నాయి. ఐదు రోజుల్లో సెన్సెక్స్ 3,077 పాయింట్లు, నిఫ్టీ 953 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా రూ.27,10,918.98 కోట్లు పుంజుకొని రూ.4,18,29,351.91 కోట్లకు చేరింది.

# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్

### మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట

### సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు

### పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్ : పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# తీరప్రాంత రైతులకు ఆదాయ వనరు

### సముద్ర నాచు పెంచేలా ప్రణాళికలు

### అధికారులతో కలెక్టర్ సమీక్ష

అమలాపురం : తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును అంటే సి వీడ్ ఫామింగ్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు- చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు.సమావేశం అనంతరం కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర, ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానాం, వాసాల తిప్ప, మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ : దీనిద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపడచే పదార్థంగా ఉపయోగిస్తారు.గ్రాసిలేరియా ఎడ్యులిస్ : దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ, ఔషధాల తయారీలో విస్తతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వద్ధి ఉద్దీపకాలుగా కూడా ఉపయోగిస్తారు. ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు- కార్బన్ శోషణ చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పుఅనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డిఆర్డిఎ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను గుర్తించి వారికి సముద్రపు నాచు సాగులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గ్రీన్ -ల్గ÷కె-మేట్ ఫండ్ మరియు నాబార్డ్ నిధులు సమకూర్చనున్నాయన్నారు. ఈ రెండు సంస్థలు పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకతసమద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మెరైన్ రీసెర్చ్ సంస్థలు, ఫిషరీస్ విశ్వవిద్యాలయాల తో కలిసి శాస్త్రీయ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు కృషి చేస్తున్నా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ బ్లూ ఎకానమీ, ఎపి ప్రభుత్వ సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా రూపుదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. అమలాపురం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సిఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.సతీష్, అమలాపురం ఆర్డిఓ కె.మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పివి.శ్రీనివాసరావు, డిఆర్డిఎ పీడీ నాగేశ్వరరావు, కాకినాడ మత్స్యశాఖ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి.ప్రసాద్ రావు, నాబార్డ్ జిల్లా మేనే జర్ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, గ్రీన్ -ల్గ÷కె-మేట్ ఫండ్ ప్రతినిధి శ్రీహర్ష, శాస్త్రవేత్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

### గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి

### పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



అమరావతి : మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ- అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ-లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు- కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు- మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

# వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

### 21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు

విజయవాడ : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు- వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టు-కునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు-ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం

విజయవాడ : వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి-టె-డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు-గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్-10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

# పాక్‌పై ఆపరేషన్ సింధూర్

### ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహావల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు- మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు- సమాచారం.

# ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

### ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి

### దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ

న్యూఢిల్లీ : పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ-వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు- చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉగ్రదాడులకు బదులు ఇవ్వడం సరైనదే

### ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన జగన్

అమరావతి : పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహించడాన్ని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్వాగతించారు. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు భారత సైన్యం సరైన నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం అని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం అని టీ-÷-వట్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్ దేశం అండగా నిలుస్తుంది. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటు-న్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

హైదరాబాద్ : పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.



## అమిర్‌తో అల్లు అర్జున్ భేటీ


బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.



## వినోదాత్మక చిత్రం సింగిల్

### నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

### చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



## ఆ ముద్దు జీవితాంతం గుర్తుండిపోతుంది : నాగచైతన్య

అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళ్లు, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు.వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.


## ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైంది సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.



## టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com